www.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 19 అక్టోబర్ 2025

సంగారెడ్డి సంచిక : 53 సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-


## ఫిజికల్ షేర్ల బదిలీ సులువు!

ఇప్పటికీ చాలా మంది దగ్గర ఫిజికల్ షేర్లు ఉండి ఉండొచ్చు. వీటిని డీమ్యాట్‌లోకి మార్చడానికి మదుపర్లు పడే కష్టాలు ఎక్కువే. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి సెబీ ప్రతిపాదనలు చేస్తోంది. 2019 ఏప్రిల్ 1 కన్నా ముందు, వీటి బదిలీకి దరఖాస్తు పెట్టుకున్న వాటిలో అమలు చేయనుంది. ఇందుకు అమలవుతున్న ప్రక్రియలోని అనవసర అంశాలను తొలగించాలని సెబీ నిర్ణయించింది. 'పాత షేర్ల బదిలీకి నిబంధనలను తాత్కాలికంగా సడలించాలని' ప్రతిపాదించింది. ఈ మినహాయింపు నిర్దిష్ట కాలం వరకే ఉంటుంది. కంపెనీ లేదా రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్(ఆర్‌టీఏ) తనిఖీ పూర్తయితే, ఆ షేర్లు నేరుగా మదుపర్లకు చెందిన డీమ్యాట్ ఖాతాలో జమ అవుతాయి. ఈ ప్రతిపాదనతో పాటు ప్రస్తుత ప్రక్రియలో ఉన్న లెటర్ ఆఫ్ కన్ఫర్మేషన్(ఎల్‌ఓసీ) జారీ చేయడాన్ని తొలగిస్తోంది.



# బంద్ ప్రశాంతం

### బీసీ రిజర్వేషన్ల పోరు.. తెలంగాణలో నిలిచిన బస్సులు

- స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు బీసీల పట్టు
- 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో తెలంగాణ బంద్‌కు పిలుపు
- రాష్ట్రవ్యాప్తంగా డిపోలకే పరిమితమైన ఆర్టీసీ బస్సులు
- బంద్‌కు బీఆర్ఎస్ సహా పలు పార్టీలు, సంఘాల మద్దతు
- మూతపడిన దుకాణాలు.. స్తంభించిన జనజీవనం

హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్న ప్రధాన డిమాండ్‌తో తెలంగాణలో ఈరోజు బంద్ కొనసాగుతోంది. బీసీ సంఘాలు 'బంద్ ఫర్ జస్టిస్' పేరుతో ఇచ్చిన పిలుపునకు రాష్ట్రవ్యాప్తంగా అనూహ్య స్పందన లభించింది. బంద్ ప్రభావంతో ప్రజా రవాణా వ్యవస్థ - మిగతా3లో







### సింగరేణి ఉద్యోగులందరికీ

# దీపావళి బోనస్



- ఒకోక్క కార్మికుడికి లక్ష మూడు వేల చెల్లింపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల
- తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోంది

హైదరాబాద్

దీపావళి బోనస్ కోసం 400 కోట్లు వెచ్చించనున్న సింగరేణి. అక్టోబర్ 18వ తేదీన కార్మికుల ఖాతాలో బోనస్ చెల్లింపునకు యాజమాన్యం సర్క్యులర్ విడుదల. దీపావళికి ముందు సింగరేణి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరొక తీపి కబురు. దీపావళి బోనస్ గా పిలుచుకునే పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ పి.ఎల్.ఆర్, స్కీం బోనస్ కింద ఒక్కొక్క కార్మికునికి 1.03 లక్షల రూపాయల బోనస్ ను చెల్లింపునకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా - మిగతా3లో



## జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

- సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగింది
- జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టాం
- దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోంది
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

### రేవంత్ రెడ్డి

# అసహనం



అధికారులపై సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం

ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళైనా కొందరు అధికారుల తీరులో మార్పు రాలేదు

సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు

- అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు
- సీఎస్, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశం
- సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దని హితవు
- ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సమీక్షించాలి
- కీలక దస్త్రాలు, పనులు ఎక్కడా ఆగిపోవడానికి వీల్లేదు
- కేంద్రం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టాలి
- ఇకపై సీఎస్, సీఎంవో అధికారులు ప్రతివారం నివేదికలు అందించాలి

హైదరాబాద్

ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులను అమలు చేయటంలో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని అధికారుల్ని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. అన్ని విభాగాల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, విభాగ అధిపతులను హెచ్చరించారు సీఎం రేవంత్. ' ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి - మిగతా3లో



### ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే

# బీసీలకు న్యాయం

- ఆమనగల్లులో బీసీ ఐక్య వేదిక ఆధ్వర్యంలో బంద్
- బంద్‌కు మద్దతు ప్రకటించిన మంత్రి జూపల్లి, ఎమ్మెల్యే నారాయణరెడ్డి
- 42% బీసీ రిజర్వేషన్లకు కేంద్రమే అడ్డంకి అని మంత్రి ఆరోపణ

హైదరాబాద్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని, కావాలనే అడ్డుపడుతోందని రాష్ట్ర మంత్రి - మిగతా3లో

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



- "గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది
- 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం
- కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు : కేంద్ర మంత్రి అమిత్ షా

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



- భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారింది
- కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడింది
- మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన



హైదరాబాద్

మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన వచ్చింది. నిన్నటి వరకు 50 వేల దరఖాస్తులు వచ్చాయి. ఈ రోజు మరో 50 వేల దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ శాఖ అంచనా. ఒక్కో దరఖాస్తుకు మూడు లక్షల రూపాయలుగా - మిగతా3లో

# జీఎస్టీ ధమాకాతో రికార్డు స్థాయిలో కొనుగోళ్లు

ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీఎస్టీ సంస్కరణల వల్ల దేశంలో కొనుగోళ్లు పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సెప్టెంబర్ 22న తీసుకువచ్చిన సంస్కరణల వల్ల వినియోగదారుల్లో కొనుగోలు శక్తి పెరిగిందన్నారు. జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలు ఊహించిన దానికంటే ఎక్కువ పన్ను తగ్గింపులు చేపట్టామన్నారు. అందువల్లే వినియోగదారులు ఆశించిన దానికంటే ఎక్కువ ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. దసరా సమయంలో ప్రజలు రికార్డు స్థాయిలో చేసిన కొనుగోళ్ల ద్వారా సంస్కరణల ప్రభావం కనిపిస్తోందని చెప్పారు. జీఎస్టీ 2.0పై కేంద్రమంత్రులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ సంస్కరణలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్ అశ్వినీ వైష్ణవ్ పాల్గొన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ సంస్కరణలతో దేశమంతా పండగ వాతావరణం నెలకొందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సంస్కరణలు దేశ ప్రజలకు ప్రధాని మోదీ ఇచ్చిన దీపావళి కానుక అని పీయూష్ గోయల్ అన్నారు. జీఎస్టీ డబుల్ ధమాకాతో మోదీ దేశప్రజల ఇంటికి లక్ష్మీదేవిని తీసుకువచ్చారన్నారు. జీఎస్టీ సంస్కరణలు అన్ని రంగాల్లో ఉత్సాహాన్ని తీసుకువచ్చాయని..వీటితో దేశంలోని అన్ని రంగాలు లాభపడతాయని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణ సమయంలో దేశంలో వినియోగం, డిమాండ్ ఎలా పెరుగుతుందనే దాని గురించి అనేక అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా దేశంలో వినియోగం పెరుగుతోందని.. ఈ ఏడాది దాదాపు రూ.20 లక్షల కోట్ల అదనపు వినియోగం జరిగే అవకాశం ఉందని అన్నారు. అమెరికాకు స్మార్ట్‌ఫోన్‌లను ఎగుమతి చేయడంలో భారత్ తన పొరుగు దేశాన్ని అధిగమించిందని చైనాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇది దేశం సాధించిన అతిపెద్ద విజయమన్నారు. స్మార్ట్‌ఫోన్లు తయారు చేసే పలు అతిపెద్ద కంపెనీలు వాటి తయారీలో దాదాపు 20శాతాన్ని భారత్‌లోనే చేపడుతున్నాయని పేర్కొన్నారు.



**రైతులకు బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వవంటే..**

భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక వంటి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి, గ్రామీణ అభివృద్ధిని పెంచడానికి వ్యవసాయ రుణాలు చాలా ముఖ్యం. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బ్యాంకులను వ్యవసాయ రుణాలు పెంచాలని తరచుగా ఆదేశిస్తున్నారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సకాలంలో రుణం అందడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, రైతుల జీవనోపాధికి కీలకం. అయితే ఈ దిశగా కేంద్రం చేస్తున్న కృషికి అనుగుణంగా బ్యాంకులు వీటి పంపిణీని ఆశించినంతగా పెంచడం లేదు. అందుకు కొన్ని సవాళ్లను ఎదురవుతున్నాయనే వాదనలున్నాయి.

**నాన్-పెర్ఫార్మింగ్ అసెట్స్ భయం**

వ్యవసాయ రంగంలో అతివృష్టి, అనావృష్టి వంటి ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వాల రుణమాఫీ పథకాల ప్రకటన కారణంగా రుణాలు తిరిగి చెల్లించడంలో విఫలమయ్యే ప్రమాదం ఉంటుంది. దీని ఫలితంగా బ్యాంకులకు మొండి బకాయిలు పెరిగే అవకాశం ఉంది. పెద్ద పరిశ్రమల మొండి బకాయిలతో పోలిస్తే రైతుల మొండి బకాయిలు తక్కువగా ఉన్నప్పటికీ బ్యాంకులకు ఇది ఆందోళనగా మిగిలిపోతుంది.

**రుణాల దుర్వినియోగం**

కొందరు రుణగ్రహీతలు వ్యవసాయం పేరుతో బంగారం తాకట్టు రుణాలు తీసుకుని వాటిని రియల్ ఎస్టేట్ లేదా ఇతర వ్యక్తిగత అవసరాలకు వినియోగించడం (ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో) బ్యాంకు అధికారులు తనిఖీల్లో గుర్తిస్తున్నారు. దీనివల్ల రుణం పొందిన ప్రయోజనం నెరవేరకపోవడం, రాయితీ వడ్డీ పథకాలు దుర్వినియోగం అవుతున్నాయి. ఈ దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆర్‌బీఐ కఠిన మార్గదర్శకాలు తీసుకువచ్చింది.

**పూచీకత్తు సమస్యలు**

చిన్న, సన్నకారు రైతులకు, కౌలు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు లేకపోవడంతో బ్యాంకులు రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి. కౌలు రైతుల విషయంలో సరైన ధ్రువీకరణ వ్యవస్థ లేకపోవడంతో వారికి రుణాలు అందడం లేదు.

వ్యవసాయ క్షేత్రాల పరిశీలన సవాళ్లు

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ రుణాల పంపిణీ తర్వాత అవి నిజంగా వ్యవసాయ అవసరాలకు వాడుతున్నారా లేదా అని తనిఖీ చేయాలి. అందుకు బ్యాంకులకు తగినంత మానవ వనరులు, మౌలిక సదుపాయాలు లేకపోవడం ఒక సమస్యగా ఉంది.

**రుణమాఫీ జాప్యం**

గత ప్రభుత్వాల హయాంలో రుణమాఫీ పథకాలు ప్రకటించినప్పటికీ వాటి అమలులో జాప్యం జరుగుతుంది. దానివల్ల రైతులు పాత రుణాలను రెన్యూవల్ చేసుకోలేకపోతున్నారు. దీని ఫలితంగా బ్యాంకులు కొత్త రుణాలు ఇవ్వడానికి నిరాకరిస్తున్నాయి.

# మా త్యాగాలను అర్థం చేసుకోలేదు

## అఫ్గాన్‌తో ఘర్షణల వేళ వాపోయిన పాక్ మంత్రి

అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్ మధ్య ఘర్షణలు మరోసారి భగ్గుమన్నాయి. ఈ రెండు దేశాల మధ్య శుక్రవారం సాయంత్రం కాల్పుల విరమణ ఒప్పందం ముగిసిన నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ అఫ్గాన్‌కు వార్నింగ్ ఇచ్చారు అలాగే తమ త్యాగాలను తాలిబన్ ప్రభుత్వం అర్థం చేసుకోలేదన్నారు. ఈ సందర్భంగా మరోసారి భారత్‌పైనా ఆరోపణలు చేశారు. "ఇకనుంచి నిరసన తెలియజేయడాలు, శాంతి కోసం పిలుపునివ్వడాలు ఉండవు. కాబుల్‌లో మా ప్రతినిధుల బృందం పర్యటించదు. ఉగ్రవాదానికి మూలం ఎక్కడ ఉన్నా.. భారీ మూల్యం చెల్లించక తప్పదు భారత్‌కు కాబుల్ అనుబంధ సంస్థలా వ్యవహరిస్తోంది. రెండూ కలిసి పాక్‌కు వ్యతిరేకంగా కుట్రలు పన్నుతున్నాయి. తెహ్రీకీ తాలిబన్ పాకిస్థాన్ కూడా ఈ కుట్రలో భాగమవుతుంది. ఇప్పుడు అఫ్గాన్‌ను పాలిస్తున్నవారు (తాలిబన్లు) ఒకప్పుడు మాపై ఆధారపడ్డారు. మా దేశంలో



తలదాచుకున్నారు. అఫ్గాన్‌తో గతంలో మాదిరిగా సంబంధాలు కొనసాగించలేం" అని సామాజిక మాధ్యమాల వేదికగా వ్యాఖ్యలు చేశారు. "మా దేశంలో నివసిస్తోన్న అఫ్గాన్ ప్రజలు వారి స్వదేశానికి వెళ్లిపోవాలి. వారికి ఇప్పుడు వారి సొంత ప్రభుత్వం ఉంది. మా వనరులు మా ప్రజల కోసం మాత్రమే. కొన్నేళ్లుగా మేం ఎన్నో త్యాగాలు చేసినప్పటికీ.. కాబుల్ నుంచి సానుకూల స్పందన రాలేదు" అని మంత్రి వాపోవడం గమనార్హం. ఇదిలాఉంటే.. శుక్రవారం రాత్రి అఫ్గాన్‌పై పాక్ వైమానిక దాడులు నిర్వహించింది. ఈ ఘటనలో 10 మంది మరణించినట్లు తెలుస్తోంది. వారిలో ముగ్గురు క్రికెటర్లు ఉన్నారని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డ్ వెల్లడించింది. తాజా దాడులతో 48 గంటల కాల్పుల విరమణ ఒప్పందం వీగిపోయింది. ఇప్పుడు రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు ఏస్థాయికి చేరతాయోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలాఉంటే.. అఫ్గాన్‌కు భారత్ సహకరిస్తోందంటూ పాక్ ఝం/లిపదేపదే చేస్తోన్న ప్రేలాపనలకు మన విదేశాంగ శాఖ గట్టి కౌంటర్ ఇచ్చింది. తన అంతర్గత వైఫల్యాలకు పొరుగు వారిని నిందించటం ఆ దేశానికున్న అలవాటని మండిపడింది.

# చిమ్మ చీకటిలో ఢిల్లీ..!

చీకటి.. ఢిల్లీ నగరానికి బాగా అలవాటైపోయింది. ఎన్ని చర్యలు చేపట్టినా ఢిల్లీలో 'చీకటి'ని తగ్గించలేకపోతున్నాయి ప్రభుత్వాలు. దీనికి కారణం గాలి కాలుష్య తీవ్రత అదుపులో లేకపోవడమే. దాంతో మరొకసారి ఢిల్లీని చిమ్మ చీకటి అల్లేసింది. దీపాల పండుగ దీపావళి రాకముందే దేశ రాజధాని ఢిల్లీని కాలుష్యం చుట్టుముట్టింది. గాలి నాణ్యత అత్యంత ప్రమాదకర స్థాయికి దిజారిపోవడంలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్) వ్యాప్తంగా వాయు కాలుష్యం 'చాలా ప్రమాదకరం' కేటగిరీకి చేరింది. ఈ పరిస్థితి తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వాయు కాలుష్య నియంత్రణ మండలి తెలిపిన వివరాల ప్రకారం గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 301 నుంచి 400 మధ్య ఉన్నప్పుడు దానిని 'చాలా ప్రమాదకరం'గా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఏక్యూఐ 300 మార్కును దాటేసింది. ఘజియాబాద్‌లోని లోనిలో అత్యధికంగా 339గా నమోదయ్యింది. నోయిడా సెక్టార్ 125లో 358కి చేరింది. అలాగే ఆనంద్ విహార్ (335), వజీర్‌పూర్ (337) ప్రాంతాల్లో కూడా వాయు కాలుష్యం తీవ్ర స్థాయికి చేరింది.



ప్రమాదకర స్థాయికి చేరిన వాయు కాలుష్యాన్ని అదుపులోకి తెచ్చేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (గ్రాప్) తొలి దశను అమలులోకి తెచ్చారు. ఈ దశలో నిర్మాణ, కూల్చివేతల పనులను నిలిపివేయాల్సి ఉంటుంది. అలాగే డీజిల్ జనరేటర్ల వాడకంపై నిషేధం లాంటి ఆంక్షలు విధించారు. కాలుష్యం మరింత పెరిగిన పక్షంలో రెండో దశ కింద అధికారులు మరిన్ని కఠినమైన చర్యలను చేపట్టనున్నారు. ఓజోన్, పీఎం10 రేణువుల సాంద్రత వాతావరణంలో పెరగడమే ఈ కాలుష్యానికి ప్రధాన కారణమని నిపుణులు తెలిపారు. గాలి వేగం తక్కువగా ఉండటానికి తోడు ఉష్ణోగ్రతల్లో మార్పుల కారణంగా కాలుష్య కారకాలు గాలిలోనే నిలిచిపోతున్నాయని వారు చెబుతున్నారు. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం వల్ల చిన్నారులు, వృద్ధులతో పాటు శ్వాసకోశ, గుండె సంబంధిత వ్యాధులు ఉన్నవారు తీవ్రమైన ఆనారోగ్య సమస్యల బారిన పడతారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలు వీలైనంత వరకు బయటకు వెళ్లకూడదని, ఒకవేళ తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే మాస్కులు ధరించాలని అధికారులు సూచిస్తున్నారు. అలాగే ఇళ్లలో ఎయిర్ ప్యూరిఫైయర్లు వాడాలని చెబుతున్నారు.

## కొత్త ముసుగులో 'జంగల్‌రాజ్'



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బిహార్‌లో ప్రచారం వేడెక్కుతోంది. ఈ క్రమంలోనే స్థానికంగా ఆర్జేడీ నేతృత్వంలోని ప్రతిపక్ష 'ఇండియా' కూటమిపై కేంద్ర మంత్రి అమిత్ షా విమర్శలు గుప్పించారు. కొత్త ముసుగు ధరించిన 'జంగల్‌రాజ్ (ఆటవిక రాజ్యం)'గా పేర్కొన్నారు. రాష్ట్రంలో మరోసారి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్థాపించిన జన్ సురాజ్ పార్టీ గురించి ఎన్నికల ఫలితాల అనంతరం మాట్లాడదామంటూ ఓ వార్తాసంస్థ కార్యక్రమంలో వ్యంగ్యంగా స్పందించారు. ఇన్నేళ్లు ప్రజాసమస్యలను పట్టించుకోని ఎన్డీయే సర్కారు.. ఎన్నికలకు ముందు అనేక ఉచితాలను ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను అమిత్ షా ఖండించారు. "ప్రతిపక్షాలకు ఓటమి భయం పట్టుకుంది. కూటమికి ఎవరు నాయకత్వం వహిస్తారో.. ఎవరు ఎక్కడినుంచి పోటీ చేస్తారో వారికే తెలియదు" అని ఎద్దేవా చేశారు. మోదీ ప్రధాని అయినప్పటినుంచి బిహార్‌లో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. కిడ్నాప్‌లు, కులాల ఘర్షణలకు తెరపడిందని ఇక్కడి పౌరులే అంగీకరిస్తారన్నారు.

"గత పాలనలో బిహార్ ఓ గుంతలా మారింది. 20 ఏళ్లలో దీన్ని పూడ్చాం. ఇప్పుడు బలమైన పునాదులపై నిర్మాణాలు చేపడతాం. కొత్త ముసుగు ధరించి.. ఆటవిక రాజ్యాన్ని తిరిగి తీసుకురావాలని ఆశిస్తున్నవారిని ఓటర్లు నమ్మొద్దు. బిహార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు సరిపడా భూములు లేకపోవచ్చు. కానీ.. నాణ్యమైన శ్రామిక శక్తి ఉంది. రాష్ట్రాన్ని 'ఏఐ' హబ్‌గా మార్చాలనుకుంటున్నాం" అని అమిత్ షా వ్యాఖ్యానించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా భాజపా 101 స్థానాల్లో పోటీ చేయనున్న విషయం తెలిసిందే. వచ్చే నెల 6, 11వ తేదీల్లో రెండు దశల్లో పోలింగ్, 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## పాక్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ రేంజ్‌లోనే



**లక్నో:** పాకిస్థాన్‌లోని ప్రతి అంగుళం.. బ్రహ్మోస్ మిస్సైల్ రేంజ్‌లోనే ఉన్నట్లు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇక ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే అని ఆయన పేర్కొన్నారు. లక్నోలోని సరోజిని నగర్‌లో ఉన్న బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన రాజ్‌నాథ్ అక్కడ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భారతీయ సైనిక బలగాలకు బ్రహ్మోస్ ఓ పిల్లర్‌లా మారిందన్నారు. ఇది దేశ విశ్వాస సామర్థ్యాన్ని పెంచిందన్నారు. కలలను నిజం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్‌లో తయారీ అయిన ఫస్ట్ బ్యాచ్ క్షిపణలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ పచ్చజెండా ఊపారు. ఈ కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ నుంచి ఫస్ట్ బ్యాచ్ మిస్సైల్ సిస్టమ్ విజయవంతంగా తయారీ అయ్యినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ యూనిట్‌ను మే 11వ తేదీన ప్రారంభించారు. మిస్సైల్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్, ఫైనల్ క్వాలిటీ చెకింగ్‌కు కావాల్సిన అన్ని ఆధునిక సదుపాయాలు ఉన్నాయి. విజయవంతంగా టెస్టింగ్ జరిగిన తర్వాత, ఆ మిస్సైళ్లను భారత సైనిక దళాలు మోహరించనున్నాయి. లక్నోలో జరిగిన కార్యక్రమానికి డిప్యూటీ సీఎం బ్రజేశ్ పాతక్, మంత్రినంద గోపాల్ గుప్తా నంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్ మార్చ్‌కు హాజరైన పంచాయతీ అధికారి సస్పెండ్



**న్యూఢిల్లీ:** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్)నిర్వహించిన మార్చ్‌లో పాల్గొన్న అధికారిపై సస్పెన్షన్ వేటు పడింది. కర్నాటకలోని రాయ్‌చూర్ జిల్లాలోగల సిర్వార్ తాలూకాలో ప్రభుత్వ అధికారిగా పనిచేస్తున్న కేపీ ప్రవీణ్ కుమార్‌ను గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ (ఆర్‌డీపీఆర్) విభాగం సస్పెండ్ చేసింది. ఆయన లింగ్‌సుగూర్‌లో జరిగిన ఆర్‌ఎస్‌ఎస్ శతాబ్ది రూట్ మార్చ్‌లో ఆ సంస్థ యూనిఫారం ధరించి పాల్గొన్నారు. ఫలితంగా ఆయన సస్పెన్షన్‌కు గురయ్యారు. ఐఏఎస్ అధికారిణి అరుంధతి చంద్రశేఖర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులో కేపీ ప్రవీణ్ కుమార్.. కర్ణాటక సివిల్ సర్వీసెస్ (ప్రవర్తన) నియమాలు, 2021లోని మూడవ నియమం ఉల్లంఘించారని పేర్కొన్నారు. ఈ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారులు రాజకీయ తటస్థత, క్రమశిక్షణ, తగిన ప్రవర్తనను కలిగివుండాలి. కుమార్‌పై డిపార్ట్‌మెంటల్ విచారణ జరిగే వరకు ఆయనకు జీవనాధార భత్యం అందిస్తారు. కర్ణాటక ప్రభుత్వం-ఆర్‌ఎస్‌ఎస్ మధ్య ఇటీవలి కాలంలో చోటుచేసుకున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ క్రమశిక్షణా చర్య తీసుకోవడం గమనార్హం. ప్రభుత్వ సంస్థలలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని,సంస్థతో సంబంధం ఉన్న ప్రభుత్వ ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐటీ, ఆడీపీఆర్ మంత్రి ప్రియాంక్ ఖర్గే ఇటీవల ముఖ్యమంత్రిని కోరారు. కేపీ ప్రవీణ్ కుమార్‌పై సస్పెన్షన్ వేటువేయడాన్ని మంత్రి ఖర్గే సమర్థించారు. ఏ మతాన్నీ లక్ష్యంగా చేసుకోలేదని పేర్కొన్నారు. కాగా బీజేపీ ఈ సస్పెన్షన్‌ను ఖండించింది. ఇది రాజకీయ ప్రేరేపితమని, హిందూ సంస్థలపై కాంగ్రెస్ అసహనాన్ని కలిగి ఉందని ఆరోపించింది.

## పాక్- అఫ్గాన్ ఘర్షణలు.. వాటిని ఆపడం నాకు చాలా తేలిక: ట్రంప్

కాల్పుల విరమణ అనంతరం పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య ఘర్షణలు భగ్గుమన్నాయి. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. వాటి మధ్య సంఘర్షణలను ఆపడం తనకు తేలికన్నారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో కలిసి ట్రంప్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పాక్- అఫ్గాన్ మధ్య నెలకొన్న ఘర్షణల గురించి ప్రస్తావించారు. అఫ్గాన్‌పై పాక్ దాడి చేసిందనే విషయం తనకు అర్థమైందన్నారు. ఈ సంఘర్షణను పరిష్కరించాల్సి వస్తే.. అది తనకు చాలా సులభమన్నారు. అదే సమయంలో తాను యూఎస్‌ను పాలించాలన్నారు. అయినప్పటికీ.. యుద్ధాలను ఆపడం అంటే తనకు చాలా ఇష్టం అని వ్యాఖ్యానించారు. ఎందుకంటే ప్రజల ప్రాణాలు కోల్పోకుండా ఆపడం తనకు నచ్చుతుందన్నారు. ఈసందర్భంగా తాను ఇప్పటికే లక్షల మంది ప్రాణాలు కాపాడానని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా తాను ఎనిమిది యుద్ధాలు కొనసాగకుండా ముగించానని ట్రంప్ ఉద్ఘాటించారు.

# బంద్ ప్రశాంతం

-మొదటిపేజీ తరువాయి

పూర్తిగా నిలిచిపోగా, వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు సైతం ఎక్కడికక్కడ ఆగిపోయాయి. బంద్‌లో భాగంగా బీసీ సంఘాలు, వివిధ రాజకీయ పక్షాల నాయకులు తెల్లవారుజామున 4 గంటల నుంచే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ డిపోల ఎదుట బైఠాయించి నిరసనలకు దిగారు. దీంతో ఒక్క బస్సు కూడా డిపోల నుంచి బయటకు రాలేదు. రాజధాని హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్ సహా రాజేంద్రనగర్, దిల్‌సుఖ్‌నగర్, హయత్‌నగర్ వంటి ప్రధాన డిపోలన్నీ బస్సులు లేక నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి. జిల్లాలు, అంతర్రాష్ట్ర సర్వీసులు కూడా నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు బస్ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయం కారణంగానే బీసీలకు రిజర్వేషన్లు అమలు కాలేదని ఆరోపించారు. నల్లగొండ, ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, మెదక్ సహా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. నిరసనకారులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ బంద్‌కు బీఆర్ఎస్‌తో పాటు ఇతర రాజకీయ పక్షాలు, వ్యాపార, వాణిజ్య వర్గాలు కూడా పూర్తి మద్దతు ప్రకటించాయి. దీంతో రాష్ట్రంలో దుకాణాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. రవాణా సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. మొత్తం మీద బంద్ విజయవంతం కావడంతో రాష్ట్రంలో జనజీవనం స్తంభించింది.

**బంద్ ప్రశాంతం : మంత్రి పొన్నం**

తెలంగాణ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి రాష్ట్ర వ్యాప్తంగా కుల సర్వే నిర్వహించి శాసన సభ



లో చట్టం చేసి గవర్నర్ దగ్గర ఆమోదం నుండి రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మార్చి 30 నుండి గవర్నర్ దగ్గరకు వెళ్ళిన బిల్లులు ఇంత వరకు ఆమోదం పొందలేదు. గ్రామ పంచాయతీ ఎన్నికలు లేక రెండు సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం నిధులు రాక ఇబ్బందులు ఉంది.అన్ని రాజకీయ పార్టీల. మద్దతు బిల్లులు పాస్ చేసుకోవడం జరిగింది.నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం మౌనంగా ఉండడం,తదుపరి చర్యలు తీసుకపోవడం వల్ల అమలు జాప్యం జరుగుతుంది. న్యాయ స్థానాల్లో పోరాటాలు చేస్తాం.. హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేస్తాం. అన్ని రకాల పోరాటాలు జరిగే సందర్భంలో. తెలంగాణ బలహీన వర్గాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి మాదిగ దండోరా ,మాల మహానాడు ,బీసీ సంఘాలు ఐక్య సమితిగా బంద్ కి పిలునిచ్చారు..వారికి అభినందనలు. బంద్ ప్రశాంతంగా జరుగుతుంది.రవాణా శాఖ మంత్రి గా అన్ని రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు బస్సులు కూడా బంద్ చేసుకోవడం జరిగిందని అన్నారు. ప్రజలకు అసౌకర్యం అయినప్పటికీ బంద్ ప్రభుత్వాల పై ప్రభావం పడడానికి ఉంటుంది. ముఖ్యంగా బండి సంజయ్,కిషన్ రెడ్డి లు ,బీజేపీ ఎంపిలంత తెలంగాణ బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు కేంద్రానికి చెప్పే ప్రయత్నాలు చేయండి. రిజర్వేషన్లు అమలు చేస్తున్న తొలి రాష్ట్రంగా బలహీన వర్గాలకు న్యాయం చేసిన రాష్ట్రంగా మీ నాయకత్వంలో ఇచ్చే ప్రయత్నం చేయండి. తెలంగాణ ప్రజల ముందు దోషిగా నిలబడే పరిస్థితి వస్తుంది. కేంద్రంలో బాధ్యత మీది..రాష్ట్రంలో మా బాధ్యత నిర్వహించాం. నిర్ణయం తీసుకోవాల్సిన కేంద్రం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే నిర్ణయం తీసుకోవాలని అన్నారు.

# బాత్ రూమ్ లైట్‌లో కెమెరా.. అడ్డంగా చిక్కిన ఓనర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లో షాపింగ్ మాల్స్ ట్రైల్ రూమ్‌లో సీసీ కెమెరాలు పెట్టి అడ్డంగా దొరికిపోయిన ఘటనలు అనేకం, ఆ తరువాత లేడిసీ హాస్టల్స్ , కాలేజి హాస్టల్స్ బాత్ రూమ్ లో సైతం సీసీ కెమెరాలు పెట్టి బుక్కైన సందర్భాలు అనేకం. అయితే తాజాగా హైదరాబాద్ లో అద్దె ఇంటి ఓనర్లు కొందరు బరితెగించి, ఏకంగా టెనెంట్స్ బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు పెడుతున్నారు. తాజాగా మధురానగర్ పీఎస్ పరిధిలోని జవహార్ నగర్ లో వెలుగు చూసిన ఘటన హైదరాబాద్ నగరంలో పెను సంచలనంగా మారింది. జవహార్ నగర్ లోని అశొ?క్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్నవారి బాత్ రూమ్ లో సీసీ కెమెరాలు అమర్చిన తీరు టెనెంట్స్ లో ఆందోళన కలిగిస్తోంది. జవహార్ నగర్‌లోని అశోక్ యాదవ్ అనే ఇంటి యజమాని తన ఇంట్లో అద్దెకు ఉంటున్న ఫ్యామిలీని టార్గెట్ చేశాడు. వారి ఇంట్లో ఎవరూ లేని సమయంలో వెళ్లి బాత్ రూమ్ లో సీసీ కెమెరా పెట్టాలని ఫిక్స్ అయ్యాడు. భార్య భర్తలిద్దరూ ఉదయం ఉద్యోగాలకు వెళ్లి, సాయంత్రం ఇంటికి రావడం గమనించాడు. ఈనెల 4వ తేదీన బాత్ రూమ్ లో హోల్డర్స్ మార్చాలి కొత్త హోల్డర్స్ వేయాలంటూ చెప్పి , ఇంటి తాళం తీసుకున్నాడు అశోక్. బాత్ రూమ్ లో లైట్ లోపల సీసీ కెమెరా అమర్చేందుకు ఎలక్ట్రీషియన్ చింటూ సహాయం తీసుకున్నాడు. హోల్డర్ మార్చి, బోల్డర్ లోపల సీసీ కె?మెరా అమర్చారు. సీసీ కెమెరా అమర్చడంతో స్క్రూలు పట్టకపోవడంతో , చుట్టూ టేప్ వేశారు. ఒక్క స్క్రూ మాత్రం బిగించి వదిలేశారు. అలా బాత్ రూమ్ లో ఉన్న బల్బుకు అమర్చిన సీసీ కె?మెరాను ఫోన్ కు అనుసంధానం చేసి, బాత్ రూమ్ లో మహిళ స్నానం చేసే సమయంలో వీడియోలు ఫోన్ లో చూసేవాడు. అలా ఫోన్ లో చూసిన వీడియోలను రికార్డ్ చేసేవాడు. ఇలా బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను గుట్టుచప్పుడు కాకుండా రికార్ట్ చేసేవాడు ఇంటి యజమాని అశోక్ యాదవ్. ఈనెల 4వ తేదీ నుంచి బాత్ రూమ్ బల్బులో సీక్రెట్ గా అమర్చిన సీసీ కెమెరా ద్వారా వీడియోలను ఎలక్ట్రీషియన్ చింటూకు సైతం షేర్ చేసేవాడని సమాచారం. ఇలా గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో అద్దెకు ఉంటున్న వివాహిత వీడియోలను ఫోన్ చూస్తూ శునకానందం పొందేవాడు ఇంటి ఓనర్ అశోక్ యాదవ్. ఈనెల 13వ తేదీన బాత్ రూమ్ లో స్నానం చేస్తున్న సమయంలో సీసీ కెమెరా అమర్చిన బల్బు హోల్డర్ నుంచి లైట్ బ్లింక్ అవ్వడం గమనించిన టెనెంట్ ఫ్యామిలీ వెంటనే ఈ విషయాన్ని ఓనర్ కు చెప్పారు. ఇందులో సీసీ కెమెరా పెట్టినట్లు నాకు తెలియదు, ఎలక్ట్రీషియన్ చింటూను అడుగుతానిని చెప్పడంతో, అనుమానం వచ్చిన టెనెంట్ ఫ్యామిలీ షీటీమ్ ను ఆశ్రయించారు. షీటీమ్ రంగంలోకి దిగడంతో బాత్ రూమ్ కెమెరా బాగోతం వెలుగు చూసింది. ఇంటి ఓనర్ అశోక్ ను అదుపులోకి తీసుకున్న షీటీమ్ తమదైన స్టైల్ లో విచారిస్తున్నారు.కేసును మధురానగర్ పిఎస్ కు బదిలీ చేయడంతో ,కేసులో మరో నిందితుడు ఎలక్ట్రీషియన్ చింటూ కోసం ప్రత్యేక పోలీసు బృందాలు రంగంలోకి దిగి, మొత్తానికి పాత్రదారి చింటూని సైతం అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. బాత్ రూమ్ లో సీసీ కెమెరా ద్వారా రికార్డ్ చేసిన వీడియోలను ఏదైనా వెబ్ సైట్ లో అప్ లోడ్ చేస్తున్నారా, వివాహిత ప్రైవేటు వీడియోలను ఏం చే?సేవారు అనే విషయాలనను రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు మధురానగరక్ పోలీసులు. ఇలా ఇంటి ఓనర్ కదా అని నమ్మి ఇంటి తాళాలు ఇస్తే ,ఏకంగా బాత్ రూమ్ బల్బులో సీసీ కెమెరాలు పెట్టిన తీరు అద్దెకు ఉండే కుటుంబాల్లో ఆందోళన కలిగిస్తోంది.

# ఏడాది నుంచి జీతాల కోసం ఎదురు చూపులు

**ఖమ్మం :** దాదాపు ఏడాది నుంచి ప్రభుత్వం జీతాలు ఇవ్వకపోయినా గెస్ట్ లెక్చరర్లు అవేమి పట్టించుకోకుండా పాఠాలు చెబుతున్నారు. నేడు కాకపోతే, రేపైనా జీతం అందిస్తుందన్న ఉద్దేశంతో తమ బాధ్యతలను విస్మరించలేదు. తమను గెస్ట్ లెక్చరర్లుగా గుర్తించింది కాబట్టి జీతాలు విడుదల చేసే సమయంలో అన్యాయం చేయదని భావించారు. ఇప్పుడు అదే వారి కొంపముంచింది.జిల్లాలో పనిచేస్తున్న గెస్ట్ లెక్చరర్ల జాబితాలో కొంతమంది పేర్లు లేకపోవడంతో అవాక్కవటం వారి వంతయింది. ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇలా జరిగిందా? లేక ప్రభుత్వం కొంతమంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతినిచ్చిందా? అనే ప్రశ్నలు వ్యక్తం అవుతున్నాయి. సంబంధిత జిల్లా అధికారులు మాత్రం జీతాలు రాని గెస్ట్ లెక్చరర్లకు అన్యాయం జరగనివ్వబోమని, అందరికీ న్యాయం చేస్తామని చెబుతోంది. జిల్లావ్యాప్తంగా ఆయా జూనియర్ కళాశాలలో దాదాపు 34 మంది గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నారు. సంబంధిత శాఖ విడుదల చేసిన జీతాల జాబితాలో వీరందరి పేర్లు లేకపోవడం గమనార్హం! ఇలా ఎందుకు జరిగిందనే విషయం పై భిన్న రకమైన వాదనలు వినిపిస్తున్నాయి. జాబితా రూపొందించే క్రమంలో సీనియర్ గెస్ట్ లెక్చరర్లను తొలి జాబితాలో, జూనియర్ గెస్ట్ లెక్చరర్లను మలి జాబితాలో చేర్చిందని తెలుస్తోంది. అందుకే మొదట విడుదలైన జీతం జాబితాలో అందరి పేర్లు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నట్లు సమాచారం.అధికారులు చెబుతున్న ప్రకారం జీతాలు అందుకున్న జాబితాలో సీనియర్ల పేర్లు ఉండాలి. కానీ జాబితా చూస్తే ఏడెనిమిది ఏళ్ల నుంచి బోధన చేస్తున్న వారి పేర్లు సైతం లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఇక కొత్తగా మొదలైన జూనియర్ కళాశాలలో బోధనకు నియమితులైన గెస్ట్ లెక్చరర్ల పేర్లను కూడా మలి జాబితాలో చేర్చామని, అందుకే ప్రస్తుత జాబితాలో వీరి పేర్లు లేవని చెబుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన చూసుకున్నా, కొత్తగా ఏర్పడిన కళాశాలలో సైతం ఒకరి పేరు ఉండి మరొకరి పేరు లేకపోవడం విస్మయానికి గురిచేస్తుంది. మొత్తానికి అధికారుల నిర్లక్ష్యం వల్ల గెస్ట్ లెక్చరర్లు జీతాలు అందుకోకుండా నానా ఇబ్బందులు పడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా గత ఏడాది వరకు 1654 మంది గెస్ట్ లెక్చరర్లు పని చేసేవారు. ఆ తర్వాత ప్రభుత్వం 1256 జూనియర్ లెక్చరర్ పోస్టులను భర్తీ చేసింది. భర్తీ చేయగా మిగిలిన పోస్టులకు మాత్రమే గెస్ట్ లెక్చరర్లకు అనుమతిస్తామని నిర్ణయం తీసుకుంది. దీనివల్ల రాష్ట్ర వ్యాప్తంగా 398 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే ఈ ఏడాది మళ్లీ రెన్యువల్ చేసుకునేందుకు అవకాశం దక్కించుకున్నారు. అయితే ప్రభుత్వం భర్తీ చేసిన పోస్టుల్లో కొన్ని సెకండ్ వేకెన్సీ, క్లియర్ వేకెన్సీల్లో సర్దుబాటు అవటంతో రాష్ట్రవ్యాప్తంగా మరో 185 పోస్టులు పోస్టులకు ఖాళీ ఏర్పడింది. ఇక దీనికి తోడు రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన కొత్త కళాశాలకు కూడా లెక్చరర్ల అవసరం ఏర్పడింది. దీంతో ఆయా కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల ద్వారానే బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా బోధన చేయాలంటే మరో వెయ్యి గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అవకాశం ఇవ్వాలని సంబంధిత శాఖ కమిషనర్ ప్రభుత్వానికి తెలియజేశారు.అందుకు అంగీకరించని ప్రభుత్వం 398 మంది తోడు మరో 494 మంది గెస్ట్ లెక్చరర్లకు మాత్రమే అనుమతిని ఇచ్చింది. ఇందుకు ఇంటర్మీడియట్ శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు అంగీకారం తెలిపారు. జిల్లాలో ఉన్న గెస్ట్ లెక్చరర్లను 398 మందికి సంబంధించిన జాబితాలో, అలాగే 494 మందికి సంబంధించిన జాబితాలో చేరుస్తూ తమకు పంపించాలని సంబంధిత శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా అధికారులను ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా జిల్లా అధికారులు జాబితా పంపించారు. అంతకుముందు జిల్లాలో పనిచేసిన 70 మందికి గాను 34 మంది గెస్ట్ లెక్చరర్లు మాత్రమే అవకాశం దక్కించుకున్నారు. వీరే పాత, కొత్త కళాశాలల్లో సర్దుబాటు అయ్యారు. ఈ ఏడాది విద్యా సంవత్సరం ప్రారంభంలో జాబితాను పంపే క్రమంలో సంబంధిత శాఖ జిల్లా అధికారులు ఎవరిని ఏ జాబితాలో చేర్చిందో తేలటం లేదు. దీనివల్ల పాత కళాశాలలో పనిచేసే వారు, కొత్త కళాశాలలో పనిచేసే వారు, జూనియర్లు, సీనియర్లు అనే తేడా లేకుండా జీతాలు అందుకునే వారి జాబితా గందరగోళంగా తయారయింది. దీంతో కొంతమంది జీతాలు అందుకోకుండా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సంబంధిత శాఖ జిల్లా అధికారిని సంప్రదించేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు. అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వం సాధారణంగా రెండు మూడు నెలలకు ఓసారి జీతాలను అందిస్తుంది. అలాగే గెస్ట్ లెక్చరర్లకు కూడా అందిస్తూ ఉండి ఉంటే, ప్రస్తుతం విడుదల చేసిన జీతం జాబితాలో తమ పేరు లేకపోయినా వీరంతా పెద్దగా అసహనానికి గురి అయ్యేవారు కాదు. గెస్ట్ లెక్చరర్లు దాదాపు పది నెలలుగా జీతాలు అందుకోవటం లేదు. వీరంతా జీతం ఎపుడు వస్తుందా? తమ ఇబ్బందులు, అప్పులు ఎపుడు తీరుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు.ఇలాంటి సమయంలో అసలు జాబితాలో తమ పేరే లేదని తెలిసి తీవ్ర ఆగ్రహానికి గురవుతున్నారు. కొంతమందికి ఇచ్చి తమకు ఎందుకు ఇవ్వటం లేదని, అసలు జాబితాను తప్పులతడకగా ఎందుకు రూపొందించారని? ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం అవకాశం కోల్పోయిన లెక్చరర్ల కోసం మరో జాబితాను తయారు చేస్తామని, తమ శాఖ కమిషనర్ కు వెంటనే పంపిస్తామని సంబంధిత జిల్లా అధికారులు చెబుతున్నారు.గతంలో పంపించిన జాబితాలోని వారికే ఇంకా జీతాలు అందలేదని, ఇక ఇప్పుడు తమ పేర్లను జత చేసి, జాబితాను రాష్ట్రస్థాయి అధికారులకు పంపిస్తే వారి నుంచి ఆమోదం లభించేది ఎన్నడో, తమకు జీతాలు అందేది ఎపుడోనని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గెస్ట్ లెక్చరర్ల జీవితానికి ఉద్యోగ భద్రత ఉండదని, దీనికి తోడు అధికారులు, ప్రభుత్వ తీరు వల్ల తాము జీతానికి కూడా నోచుకుని పరిస్థితి ఏర్పడిందని వీరంతా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సరైన చర్యలు తీసుకొని తమ పేర్లను జాబితాలో చేర్చాలని, తమకు జీతాలు సక్రమంగా అందించాలని పేర్లు గల్లంతయిన గెస్ట్ లెక్చరర్లు కోరుతున్నారుహిస్టరీ లెక్చరర్ గా నాకు దాదాపు 9 ఏళ్ల అనుభవం ఉంది. ప్రస్తుతం కూసుమంచి జూనియర్ కళాశాలలో బోధన చేస్తున్నాను. నేను పనిచేసిన ప్రతిచోట పూర్తి నిబద్ధతను చూపిస్తూ 100% ఫలితాలను రాబడుతున్నాను. జీతం లేని వేసవి రెండు నెలలు కూడా కళాశాల తరపున ప్రచారం చేస్తూ కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు దోహద పడుతున్నాను. ఇక తొమ్మిది నెలల నుంచి జీతం కూడా అందుకోవటం లేదు. ప్రస్తుతం జీతం అందుకునే జాబితాలో నా పేరు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ప్రభుత్వం మాలాంటి వారికి న్యాయం జరిగేలా చూసి వెంటనే జీతాలు అందించాలి. విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే ముందు సంబంధిత అధికారుల ఆమోదంతోనే బోధన చేసేందుకు రెన్యువల్ చేయించుకున్నాను. ఇప్పుడు జాబితాలో మా పేరు లేదంటే తప్పు ఎక్కడ జరిగిందోననే అనుమానాల వ్యక్తం అవుతున్నాయి. ఖాళీగా ఉండి నిరుద్యోగులుగా అనిపించుకోవడం కంటే, ఇలా ఉద్యోగం చేసుకుంటూ మా కాళ్ళ మీద మేము నిలబడుతున్నామని భావనలో ఉన్నాం. సంబంధిత శాఖ విడుదల చేసిన జాబితాలో మా పేరు లేకుండా ఉండటం చూస్తే మేము ఉద్యోగులమో, నిరుద్యోగులమో అర్థంకాని పరిస్థితి. మా లాంటివారికి అన్యాయం చేయడం ప్రభుత్వానికి తగదు. జరిగిన పొరపాటున సరిచేసి మాకు వెంటనే జీతాలు అందేలా చూడాలి.

## రేవంత్ రెడ్డి అసహనం

-మొదటిపేజీ తరువాయి

రెండేండ్లు పూర్తయినప్పటికీ కొందరు అధికారుల పనితీరులో మార్పు లేదు.ఇప్పటికైనా అలసత్వం వీడండి.

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా, కొందరు అధికారుల పనితీరులో మార్పు రావడంలేదంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. పథకాలు, అభివృద్ధి పనుల అమలులో నిర్లక్ష్యాన్ని సహించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో కార్యదర్శులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కొందరు ముఖ్య కార్యదర్శులు, విభాగాధిపతుల పనితీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావొద్దని హితవు పలికారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తేనే పనులు వేగవంతమవుతాయని ఆయన అన్నారు. ప్రజలకు మేలు జరిగే నిర్ణయాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వాలని దిశానిర్దేశం చేశారు. ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుని, పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. కీలకమైన ఫైళ్లు, పనులు ఎక్కడా నిలిచిపోకూడదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, నిధులు రాబట్టేందుకు వెంటనే కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ఇక నుంచి అధికారులు ప్రతి వారం నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు.

కార్యక్రమాలకు ముందుగా ప్రాధాన్యమివ్వాలి. అన్ని విభాగాల కార్యదర్శుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకొని, పనుల పురోగతిని సీఎస్ సమీక్షించాలి. ప్రభుత్వం తరఫున తీసుకోవాల్సిన చర్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలి. ఎక్కడ కూడా ఫైలు ఆగిపోవడానికి, పనులు ఆగిపోవడానికి వీల్లేదు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రావాల్సిన నిధులను రాబట్టుకునే కార్యాచరణను వెంటనే చేపట్టఫి. ఏయే పథకాల్లో రాష్ట్ర వాటా చెల్లిస్తే, కేంద్రం నుంచి నిధులు రావాల్సి ఉందో, వాటికి ముందుగా ప్రాధాన్యమివ్వండి. ఇకపై సీఎస్ తో పాటు సీఎంవో అధికారులు తమ పరిధిలోని విభాగాలపై ప్రతి వారం తనకు నివేదికలు అందించాలి. నేనే స్వయంగా వాటిపై సమీక్ష నిర్వహిస్తా' అని సీఎం తెలిపారు.

## సింగరేణి ఉద్యోగులందరికీ దీపావళి బోనస్

-మొదటిపేజీ తరువాయి

ఉన్న సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. దీపావళి బోనస్గా 400 కోట్ల రూపాయలను చెల్లించనున్నట్లు, ఒక్కో కార్మికుడికి గరిష్టంగా రూ. 1.03 లక్షలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. మొత్తమ్మీద 39,500 మంది కార్మికులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి ఆదేశాల మేరకు శనివారంకార్మికులకు దీపావళి బోనస్ చెల్లించనున్నట్లు సంస్థ సిఎండి ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సింగరేణి కార్మికులకు దీపావళి బోనస్ ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి లకు కార్మికుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి నిర్దేశించుకున్న ఉత్పత్తి లక్ష్యాల సాధనకు మరింత అంకితభవంతో పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులకు తన దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ బోనస్ సొమ్మును కుటుంబ అవసరాలకు సద్వినియోగం చేయాలని లేదా ప్రభుత్వ పొదుపు సంస్థల్లో పొదుపు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ దీపావళి బోనస్ కేవలం కార్మికులకు మాత్రమే వర్తిస్తుంది. అధికారులకు వర్తించదు భూగర్భంలో 190 మస్టర్లు, ఓపెన్ కాస్ట్ గనులు మరియు సర్ఫేస్ లో 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి రూ 1.03 లక్షల పూర్తి బోనస్ అందుతుంది. అంతకంటే తక్కువ దినాలు పని చేసిన వారికి నిష్పత్తి ప్రకారం బోనస్ ను చెల్లిస్తారు. గత ఆర్థిక సంవత్సరంలో 30 మస్టర్లు పూర్తి చేసిన వారు ఈ బోనస్ను పొందడానికి అర్హులని తెలిపారు.

## ఆ బిల్లుపై కేంద్రం మనసు పెడితేనే బీసీలకు న్యాయం

-మొదటిపేజీ తరువాయి

జూపల్లి కృష్ణారావు తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పంపిన రిజర్వేషన్ల బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని, కేంద్రం చొరవ తీసుకుంటేనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. బీసీ ఐక్య వేదిక పిలుపు మేరకు ఆమనగల్లు పట్టణంలో జరిగిన బంద్‌కు మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి హాజరై మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. "రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు మా ముఖ్యమంత్రి దేశంలోనే ఆదర్శంగా కులగణన చేపట్టారు. ఆ నివేదిక ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో ఇచ్చి గవర్నర్‌కు పంపాము. అయితే ఈ ఫైల్ రాష్ట్రపతి వద్ద నిలిచిపోయింది. ఈ విషయాన్ని ప్రతిపక్షాలు గమనించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని జూపల్లి వివరించారు. తరతరాలుగా విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలు వెనుకబడిపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ, బీసీ ఐక్య జేఏసీ చేపట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు శివలింగం, అల్లాజీ, బాలకృష్ణయ్య, కేశవులు, వెంకటేశ్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల దరఖాస్తులకు భారీ స్పందన

-మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు. రాష్ట్రంలో 2620 మద్యం దుకాణాలు ఉన్నాయి. ఈ నెల 23న మద్యం దుకాణాలకు ఎక్సైజ్ శాఖ డ్రా నిర్వహించనున్నారు. గౌడ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు ఎక్సైజ్ శాఖ రిజర్వేషన్లు కల్పించింది. యూపీ, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి వచ్చి కూడా మద్యం దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తుల ద్వారా మూడు వేల కోట్ల పైగా ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ భావిస్తోంది. ఏపీకి చెందిన మహిళ 150 మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 67 వేల దరఖాస్తులను ఎక్సైజ్ శాఖ అధికారులు స్వీకరించారు.

# మాటల మంటలు

**కరీంనగర్ :** కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల మధ్య సోషల్ మీడియా వేదికగా మాటల యుద్ధం సాగుతోంది. రసమయి బూతు పురాణంతో కూడిన అసహ్య ఆడియో లీక్ గురువారం కలకలం రేపగా తాజాగా శుక్రవారం ఎమ్మె ల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడిన ఆడియో ఒకటి రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది.'మీడియా ప్రతినిధులు అంటే గౌరవంగా ఉండాలి.. మీరు వాడు ఏ ది చెబితే అది రాస్తారా? మీరేమైనా పోస్ట్‌మన్ ఉద్యోగం చేస్తున్నారా? అంటూ ఆడియోలో ఎమ్మెల్యే ఘాటుగా ప్రశ్నించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల వాయిస్‌తో ఉన్న ఈ రెండు ఆడియోలు సోషల్ మీడియా వేదికగా కలకలం రేపుతున్నాయి.రసమయి ఏకంగా కవ్వంపల్లిపైనే కాకుం డా కుటుంబ సభ్యులపై కూడా అసభ్యపదజాలంతో విరుచుకుపడటం కాంగ్రెస్ వర్గీ యుల ఆగ్రహానికి కారణమైంది. ఈ క్రమంలోనే మానకొండూర్ నియోజకవర్గం తి మ్మాపూర్ పోలీస్ స్టేషన్‌లో కాంగ్రెస్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. దీనిపై తీవ్రంగా స్పందించిన కవ్వంపల్లి అనుచరులు కరీంనగర్ సీపీ తో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. కరీంనగర్ జిల్లా కేంద్రంతోపాటు మానకొండూర్, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండల కేంద్రాల్లో రసమయి బాలకిషన్‌కు వ్యతిరేకంగా ఆందోళనలు నిర్వహించి ఆయన దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. అలాగే బెజ్జంకి మండలం గుండారంలోగల రసమయి బాలకిషన్ ఫాంహౌజ్ ముట్టడికి కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. రెండు గంట లపాటు ఇక్కడ ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

# 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాలు ఇచ్చిన బందుకు మద్దతుగా సిపిఐ సిపిఎం భారీ ర్యాలీ








**సామాన్యుడి అస్త్రం జనగామ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు భూస్థాపితం చేయాలని బిజెపి ఎంపీ ఎమ్మెల్యేలను యకులను అడుగడుగునా నిలదీయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి సిపిఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి పిలుపునిచ్చారు శనివారం రోజున బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బందుకుమద్దతుగా జనగామ జిల్లా కేంద్రంలో జనగామ రైల్వే స్టేషన్ నుండి అంబేద్కర్ చౌరస్తా నుండి బందు చేయిస్తూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం నెహ్రూ పార్క్ వద్ద నిర్వహించిన సభకు సిపిఐ టౌన్ కార్యదర్శి చొప్పరి సోమయ్య సిపిఎం పట్టణకార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా రాజారెడ్డి కనుక రెడ్డిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీల ఆకాంక్ష మేరకు రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఉద్యోగం స్థానిక సంస్థల్లో బీసీలకు 42% ఇవ్వడానికి శాసనసభలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో బిజెపి బిల్లును ఆమోదించకుండా తెలంగాణ ప్రజలను బీసీలను మోసం చేస్తుంది. మోసం చేస్తున్న బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బీసీల రిజర్వేషన్లు అనుకూలమని దొంగ నాటకాలు ఆడుతూ నటిస్తూ బీసీలను మోసం చేస్తుంది బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నబిజెపి మంత్రులు గాని ఎంపీలు గాని కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడం కోసం ప్రయత్నం చేయడం లేదన్నారు రాజ్యాంగబద్ధంగా ఉన్న గవర్నర్ ఆర్డినెన్స్ అమలు చేయకుండా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు ఇప్పటికైనా తెలంగాణ లో బీసీల రిజర్వేషన్ బిల్లును బిజెపి ప్రభుత్వం పార్లమెంటులో చట్టం చేసి బీసీలకు న్యాయం చేయాలని తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిపిఐ నాయకులు ఆకుల శ్రీనివాస్ మోటే శ్రీశైలం యాకూబ్ ఈ .అహల్య బోట్ల శేఖర్ బూడిద గోపి సుంచు విజేందర్ బోడ నరేందర్ పి ఉపేందర్ వెంకట మల్లయ్య లలిత ప్రశాంత్ పంతం సాయి ప్రసాద్ అజ్మీర సురేష్ నాయక్ ధర్మాభిక్షం చలోజ్ మల్లేష్ జయ నాగేష్ ఐలయ్య రాజు వీరస్వామి పి కనక చారి బిక్షపతి శ్రీకాంత్ బొట్ల శ్రావణ్ వెంకటేష్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# జనగామ జిల్లా బీసీ బంద్ విజయవంతం




**సామాన్యుడి అస్త్రం జనగామ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ తీన్మార్ మల్లన్న పిలుపుతో బీసీ బంద్ లో పాల్గొన్న జనగామ టీఆర్పీ సైన్యం బంద్ సందర్భంగా టీఆర్పీ నాయకురాలు చెరుకూరి మౌనిక యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ అన్ని దొంగ పార్టీలే, ఈ పార్టీల నయవంచనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం ఇది, ఇది బీసీ బందు కాదు బీసీ ఉద్యమం అని అన్నారు అదే విదంగా తెలంగాణలో దొరల పాలనకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఈరోజు రెడ్డిల రూపంలో ఒక అసమర్థ పాలన రాష్ట్రంలో కొనసాగుతుంది, దానికి నిదర్శనం 42% రిజర్వేషన్ ఇస్తానన్న కాంగ్రెస్ ప్రభుత్వమే బందుకు పిలుపునివ్వడం అని అన్నారు తెలంగాణ ఏర్పడిన దశబ్ద కాలం తర్వాత ఈ గడ్డ మీద పురుడు పోసుకున్న మహా ఉద్యమం బీసీ ఉద్యమం అన్నారు తెలంగాణ కోసం తన జీవితాన్ని అర్పించిన మన తెలంగాణ జాతిపిత ప్రో. జయశంకర్ తెలంగాణ ఏర్పాటు కాకా ముందే చెప్పాడు, తెలంగాణ రాగానే సరిపోదు ఈ గడ్డ మీద మరో ఉద్యమం రావాలి అప్పుడే తెలంగాణ ప్రజలకు సంపూర్ణ న్యాయం జరుగుతుంది అని అదే బీసీ ఉద్యమం అని మరో సారి గుర్తు చేశారు అదే విదంగా ఈరోజు బీసీలకు జరుగుతున్న అన్యాయం సహించ లేక అగ్రవర్ణ పార్టీలు, అగ్రవర్ణ నాయుకులాల కుట్రలను పసిగట్టి ఈ బీసీ వర్గాల అభ్యున్నతి కోసం సెప్టెంబర్ 17 న ప్రశ్నించే గొంతుక ప్రజా నాయకుడు తీన్మార్ మల్లన్న నాయకత్వం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టింది, సరిగ్గా నెల రోజులకు ఈ రోజు అక్టోబర్ 18 న బీసీ హక్కుల కోసం ఉద్యమం ఎగిసిపడుతుంది, ఈ ఉద్యమం 2028 లో బీసీ ల రాజ్యదికరానికి సంకేతం, ఎవరు ఎన్ని కుట్రలు చేసిన అన్నింటిని చేదించి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తో రాజ్యాధికారం సాధిస్తాం, ఈ ప్రజల తలరాతలు మారాలన్న, అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని చేదించాలన్న రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని అన్నారు అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులందరూ ఏకతాటిపైకి వచ్చి ఈరోజు బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించడం ఇది ఒక శుభ పరిణామం, అగ్రవర్ణ పార్టీలన్నీ బీసీలకు అన్యాయం చేస్తున్నాయని తెలిసి కూడా ఆ పార్టీల మాయాజాలం నుంచి బయటకు రాలేకపోతున్నారు, ఆ పార్టీల మాయాజాలం నుంచి బయటికి రానంతవరకి మన అంతిమ లక్ష్యం నెరవేరదు మనముంటేనే పార్టీలు, మనం ఉంటేనే ప్రభుత్వం, మనకు కావలసిన హక్కులు మనం పొందలేనప్పుడు ఈ పార్టీలు మనకెందుకు ఈ ప్రభుత్వాలు మనకెందుకు ఒక్కసారి ఇప్పుడున్న పార్టీలన్నింటిని మీరు వ్యతిరేకించండి, అప్పుడు మన రాజ్యం వస్తుంది మన ప్రభుత్వం ఏర్పడుతుంది, అప్పుడు 42% రిజర్వేషన్లు ఇవ్వండి అని అడుక్కునే దౌర్భాగ్యం మనకెందుకు ఉంటుంది అని, అన్ని పార్టీల నాయకులను ప్రశ్నించారు ఒక బీసీ బిడ్డగా ఈ రోజు బీసీ నాయకులందరిని అడుగుతున్న రణమా, శరణమా. రణం అనుకుంటే అన్ని పార్టీలలో ఉన్న బీసీ నాయకులారా రాజీనామా చేయండి. శరణం అనుకుంటే ఉద్యమాన్ని వదిలేయండి, మిగిలింది తెలంగాణ ప్రజలు తేల్చుకుంటారు అని కూడా తెలపడం జరిగింది ఇన్ని రోజులు అన్ని పార్టీలకు వుడిగం చేసినం, ఇప్పటికైనా మన కోసం స్వార్ధంగా ఆలోచించండి, మన స్వార్థం మన ప్రజల మన జాతుల మేలుకై ఉండాలి, అగ్రవర్ణ పాలకుల స్వార్థం కోసం పనిచేస్తున్న పార్టీలను ఒక్కసారి వీడండి మన సత్తా ఏంటో వాళ్లకు అర్థమవుతుంది అని అన్నారు ఇప్పటినుండి మన లక్ష్యం 42 శాతం కాదు, మనమెంతో మనకంత. మన అధికారం మన ఆత్మగౌరవం మన వాట కోసం కలిసి పోరాడుదాం, సాధించుకుందాం అని ప్రజలకు విజ్ఞప్తి చేసారు ఈ బంద్ లో టీఆర్పీ పార్టీ నాయకులు చిర్ర విరస్వామి, ముక్క విష్ణు, వాళ్ళలా భాను చందర్ మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ల ఐక్యత వర్ధిల్లాలి

# బీసీ జెఎసి బంద్ విజయవంతం..



**సామాన్యుడి అస్త్రం జనగామ :** బంద్ కు మద్దతు తెలిపిన ఎమ్మార్పీఎస్ అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు వివిధ సంఘాలకి కృతజ్ఞతలు తెలిపిన బీసీ జెఎసి జనగామ జిల్లాలో బీసీ లకు 42% రిజర్వేషన్ కోసం తెలంగాణ రాష్ట్ర బీసీ జెఎసి బంద్ ను జనగామ జిల్లా బీసీ జెఎసి విజయవంతం చేసింది. ఈరోజు ఉదయం 5గం,,ల నుండి బీసీ జెఎసి నాయకులు చౌరస్తా చేరుకొని ఆర్టీసీ డిపో కి తాళం వేసి బంద్ ను ప్రారంభం చేశారు. 100 కు పైగా బైకులతో జిల్లా కేంద్రంలో ప్రతీ రోడ్డు తిరుగుతూ బంద్ ను విజయవంతం చేయాలని, 42% బిసి రిజర్వేషన్లు కల్పించాలని నినాదాలు చేశారు. బంద్ లో పాఠశాలలు, కళాశాలలు, వ్యాపార సంస్థలు, చిన్న వ్యాపారులు స్వచ్ఛందంగా పాల్గొని బంద్ ను విజయవంతం చేశారు. బీసీ జెఎసి బంద్ కు ఎమ్మార్పీఎస్, అంబేద్కర్ సంఘం, మాదిగ కుల సంఘం, వివిధ రాజకీయ పార్టీలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో మంగళంపల్లి రాజు, జాయ మల్లేశం, పండుగ హరీష్, సెవెల్లి సంపత్, దూడల సిద్దయ్య గౌడ్, డాక్టర్ కల్నల్ బిక్షపతి, మెడ శ్రీనివాస్, ధర్మపురి శ్రీనివాస్, రామేశ్వర చారి, మల్లిగారి రాజు చింతకింది మల్లేష్, గడెపాక రాం చందర్, ఉడుగుల కిష్టయ్య, కొల్లిపాక నరసింహులు,చౌదరిపల్లి శేఖర్, కంచె రాములు, నాగపురి కిరణ్ , బక్క నాగరాజు, సాదిక్ అలీ, ఆర్టీఏ మెంబర్ అభి గౌడ్, వారాల రమేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు సునీల్, బోట్ల మహేష్, రవీందర్, డాక్టర్ రాజమౌళి, బైరు బాబు, గంగా బావని, రేఖ, లలన శ్రీ, ఉల్లెంగుల సందీప్, శ్రీను, పులిగిల్ల శివ, లోక్కుంట్ల ప్రవీణ్, మేకల కళింగ రాజు, చిర్ర వీరస్వామి, మౌనిక యాదవ్, ప్రశాంత్ యాదవ్, మేకల సమ్మయ్య, అభిలాష్, వెంకన్న, చారి, టిజివిపి జిల్లా అధ్యక్షుడు గన్ను కార్తిక్, వివిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్లా రాహుల్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్, చిక్కుడు నాగేష్, గడ్డం కృష్ణ, సేవెల్లి మధు, మంగ రామకృష్ణ,కాగితాల అజయ్, కామని శ్రీనివాస్, రమేష్, సిద్ధులు, శ్రీరామ్, సంజీవ బలమైన సంపత్, సానిక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## జనగామ జిల్లాలో నూతన న్యాయస్థానం బిల్డింగ్



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లాలో నూతన న్యాయస్థానం బిల్డింగ్ ఫ్యామిలీ కోర్ట్ ప్యాసో కోర్ట్ 10o2 కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ హై కోర్ట్ జడ్జ్ బి.విజయ్ సేన రెడ్డి నమవరపు రాజేశ్వరరావు బి.ఆర్ మధుసూదన్ సుద్దాల చలపతి రావు హాజరు శంకుస్థాపన కార్యక్రమా నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జిలు బి.ప్రతిమ ఇ. సుచరిత జి. శశి కె. సందీప్ బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మరియు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## నాగరాజు ఆధ్వర్యంలో బీసీ 42 రిజర్వేషన్ బందు విజయవంతం



**సామాన్యుడి అస్త్రం జనగామ :** జనగామ జిల్లా, లింగాల గణపురం మండలంలో బీసీ 42 రిజర్వేషన్ మద్దతుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో ప్రశాంతంగా బందు నిర్వహించబడింది లింగాల గణపురం మండల కేంద్రంలో జరిగిన ఈ బందులో బోయిని రాజు, సిద్దు గౌడ్, రాజేశ్వర్ గౌడ్ శ్రీనివాస్, ఉప్పలయ్య, గవ్వల మల్లేశం, కారంపూడి చంద్రయ్య, వెంకటేష్, భాగ్యలక్ష్మి, ఎద్దులూరి వీరయ్య, పడిద రాజశేఖర్, అలాగే కామెడీ బిక్షపతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొల్లంపల్లి నాగరాజు మాట్లాడుతూ బీసీ 42 రిజర్వేషన్ సమస్య మాకు ఎంతో ముఖ్యమైనది. స్థానికులు ఈ బందులో పాల్గొని తమ మద్దతును వ్యక్తం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. బీసీలంతా ఒకటై, మనం ఒక్కటే కూటమి కట్టుకొని సమాజంలో సమానత్వం సాధించాలి” అని అన్నారు

## భీంపల్లి గ్రామంలో బిజెపి నాయకులు రాష్ట్ర బీసీ బందు అవగాహన కార్యక్రమం

,పాఠశాల విద్యార్థులకు బీసీ బందు 42% శాతం వివరిస్తూ బందుకు పిలుపునిచ్చిన నాయకులు



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల,భీంపల్లి గ్రామంలో బిజెపి నాయకులు బిసి బందు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసి వర్గాలకు 42 శాతం రిజర్వేషన్, బిసి ప్రయోజనాలు, కార్యక్రమాల గురించి గ్రామ ప్రజలకు, పాఠశాల విద్యార్థులకు వివరించారు. 42%శాతం రిజర్వేషన్ వలన బీసీలకు ఉద్యోగ పరంగా రాజకీయపరంగా అన్నిటికి లబ్ధి జరుగుతుందని చెప్పారు నాయకులు మాట్లాడుతూ బిసి వర్గాల అభివృద్ధికి కేంద్రం మరియు రాష్ట్ర బీజేపీ కట్టుబడి ఉందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడానికి పార్టీ కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాసాల సత్యం, ఎగ్గోజు శ్రీనివాస్, సులుగురి శ్రీనివాస్, ఎలుగం రాజు, తోట రాంప్రసాద్, తోట శ్రీకాంత్, తోట విద్యాసాగర్, ఆకినపల్లి రవీందర్, బింగి రాము, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన హనుమకొండ జిల్లా ఎమర్జెన్సీ సర్వీసెస్ 108,,102ప్రోగ్రాం మేనేజర్ నసరుద్దీన్

అత్యవసర సమయాలలో ప్రమాదాలు జరిగినప్పుడు 108 కు కాల్ చేసి పూర్తి ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని కోరారు నసరుద్దీన్



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్:** హనుమకొండ జిల్లా 108,,102 ఎమర్జెన్సీ సర్వీసెస్ ప్రోగ్రామ్ మేనేజర్ నసిరుద్దీన్, మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం దీపావళి రోజున ఐదు నుండి పది శాతం వరకు అత్యవసర ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు చెబుతున్నారు. అగ్నిప్రమాదాలు, కాలిన గాయాలు, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ప్రజల భద్రత కోసం అత్యవసర సేవలు సిద్ధంగా ఉన్నాయని అధికారులు తెలిపారు. దీపావళి ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, ఈ దీపావళి పర్వదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పౌరులందరికీ 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలుపుతూ ఈ దీపావళి అత్యవసర పరిస్థితులు 5% నుంచి 10% వరకు పెరుగుతాయని అంచనా దీపావళి టపాసులు కాల్పుతున్నప్పుడు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలు టపాసులు ఇంటికి బయట దూరంగా పేల్చాలి .ధ్వని అధికంగా వచ్చే టపాసులు కాల్చకపోవడం ఎంతో మేలు. టపాసులు కాలుస్తూ ఉన్నప్పుడు శరీరానికి వదులుగా ఉండే నూలు దుస్తులు ధరించాలి .కాళ్లకు తప్పనిసరిగా చెప్పులు ధరించవలెను చిన్న పిల్లలకు టపాసులు పేల్చే సమయంలో పెద్దలు పక్కనే ఉండాలి .చేతులలో టపాసులు పేల్చకూడదు .ప్రమాదం జరిగిన కాలిన గాయాలు ఏర్పడినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు :- వెంటనే 108 కాల్ చేసి ఎమర్జెన్సీ అంబులెన్స్ మరియు సిబ్బందికి సమాచారం అందించవలెను .కాలిన గాయాల పైన సాధారణ చల్లగా ఉండే నీరు 10 నుండి 20 నిమిషాల వరకు పోయవలెను .శుభ్రమైన గుడ్డతో గాయాలను కప్పి ఉంచవలెను కొబ్బరి నూనె సిరా లాంటి వాటిని గాయాలకు పోయకూడదు .కాలిన గాయాలను వైద్యుని సలహా ప్రకారం ఆయింట్మెంట్ చేయవలెను.రాష్ట్ర ప్రజలందరూ సురక్షిత దీపావళి జరుపుకోవాలని 108,102, ఎమర్జెన్సీ,రాష్ట్ర హెడ్ సుధాకర్ రాష్ట్ర ప్రజలందరికీ తెలపడం జరిగినది.

# రాష్ట్రవ్యాప్తంగా బీసీ బందు ని విజయవంతం చేయాలి

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దూడ శ్రీకాంత్**

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలని ఈ రోజు చేపట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని పక్షాలు సంఘీభావం తెలపాలని యువజన కాంగ్రెస్ కమలాపూర్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ కోరారు.**

**కమలాపూర్ మండలంలో ప్రశాంతత వాతావరణం లో బీసీ బందు**



**సామాన్యుడి అస్త్రం కమలాపూర్ :** రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీర్పు నిరసనగా శనిగరం గ్రామం మరియు కమలాపూర్ మండలం లో బీసీ నాయకులతో కలిసి బంద్ లో పాల్గొన్న కాంగ్రెస్ యువజన నాయకులు పార్టీ శ్రేణులు. బీసీ రాష్ట్ర బందు సందర్భంగా దూడ శ్రీకాంత్ మాట్లాడుతూ. సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది. జనాభాలో ఎవరి సంఖ్య ఎంత ఉంటుందో.. వారికి ఆ మేరకు రిజర్వేషన్లు ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాన్ని ఇక్కడ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నాము..అయితే రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ నేతలు పైకి సహకరించినట్లు ఇక్కడ చెబుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదు..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి పంపిస్తే చట్టబద్ధత కల్పించకుండా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అడ్డుపడుతుంది.నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవ తీసుకొని రాష్ట్రపతిని అఖిలపక్షంతో కలవడానికి ముందుకు రావాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్ట పరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు..ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండపు చరణ్ పటేల్, బాలసాని రమేష్ గౌడ్, హనుమాన్ ప్రసాద్, జనగాని శివకృష్ణ గౌడ్,బొంకూరి కుమార్,పరశురాములు, కడారి వెంకటేష్,వరికోలు వెంకట్రాజం,నిగ్గుల లింగయ్య, కొత్తపల్లి రాజు,గూడూరు శ్రీను,మిట్టపెల్లి చంద్రమౌళి,మేరుగు గణేష్, క్రాంతి కుమార్,మాదాసి కుమారస్వామి,పొన్నం ప్రభాకర్, ఇతర పార్టీ నాయకులు మరియు బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీసీ ద్రోహి కాంగ్రెస్ పార్టీ.

**భట్టి వ్యాఖ్యలు అర్థరహితం..**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్..**



**సామాన్యుడి అస్త్రం ధర్మపురి:** పెగడపెల్లి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండ అడ్డుకుంటుందని బిజెపికి వ్యతిరేకంగా చేస్తున్న బందు ఇదని ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలు అర్ధరహితమని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.2023 లో ఎన్నికల ముందు కామారెడ్డి సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి బీసీల ఓట్లు వేయించుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చట్టంతో చెలగాటమాడి బీసీలకు తీరని మోసం చేసిందని బీసీల ద్రోహిగా కాంగ్రెస్ పార్టీ మిగిలిపోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై ప్రేమ లేదని అందుకే 56% ఉన్న బీసీలకు రెండు మంత్రి పదవులు మాత్రమే ఇచ్చారని అన్నారు. కానీ 2023 ఎన్నికల్లో బీజేపీగెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ అన్న విషయం మంత్రి భట్టి గుర్తుంచుకోవాలని అన్నారు. జీవో నెంబర్ 9పై ఉత్తర్వులు వచ్చిన రోజే తెలంగాణ కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకాలు చేసుకొని తెలంగాణ బీసీలను ఆశల పల్లకిలో ఊరేగించి ఇప్పుడు ఉసురు మనిపించారని ఎద్దేవా చేశారు. బీసీలకు పరిపాలన చేతకాదని వారికి నాయకత్వ లక్షణాలు లేవని పాలించడానికి రెడ్లు లేదా వెలమలు మాత్రమే అర్హులని వందల ఏళ్లుగా రెడ్ల ఏలుబడిలోనే బీసీలు ఉన్నారని గతంలో బీసీలను అవమాన పరిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు 42 శాతం అంటూ మరోసారి మోసం చేసి అవమానించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బిసి బిల్లు లోపభూయిష్టంగా ఉందని అందులో ముస్లింకు 10శాతం కలపడం దారుణమని మత ప్రాతిపదికన రిజర్వేషన్లు చట్టబద్ధం కాదని హైకోర్టు సుప్రీంకోర్టు స్పష్టం చేసిన విషయం కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలియదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారంటీల అమలు విషయంలో విఫలం అయినందున ఎన్నికలకు వెళితే ఓటమి చెందుతామనే భయంతో కొర్రీలు పెడుతున్నారని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చే జీవో నెంబర్ 9 పైన హైకోర్టుకు వెళ్ళింది రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అని దీనికి బిజెపిని నిందించడం సూర్యుడు పై ఉమ్మి వేయడం లాంటిదేనని న్నారు.ఈసమావేశంలో బీజేపీ మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి నాయకులు గంగుల కొమురెల్లి చింతకింది అనసూయ తోడేటి గట్టయ్య కడారి జనార్దన్ తిరుమణి రమణారెడ్డి మంద భీమయ్య చింతకింది కిషోర్ మార్గొండ రాజిరెడ్డి రాజశేఖర్ రాజన్న రంగు సాగర్ పెద్ది భీరయ్య తిరుమణి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బి.సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ఆమోదించాలి.



**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల బిల్లు ఆమోదం పొందడం లేదు. బి.సి రిజర్వేషన్ బిల్లు పై ద్వంద వైఖరిని అవలంబిస్తూ బి.సి లకు అన్యాయం చేస్తున్న బిజేపి. తెలంగాణ రాష్ట్ర బంద్ లో భాగంగా ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన సిపిఐ శ్రేణులు. బిల్లు ను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి 42 శాతం అమలు చేయాలి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ లో అన్ని పార్టీల మద్దతు తో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కు పంపి నెలలు గడిచినా ఇంత వరకు కేంద్ర ప్రభుత్వం బి.సి బిల్లు ను ఆమోదించకుండ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం బి.సి లకు అన్యాయం చేస్తుందని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు ఆరోపించారు. శనివారం బి.సి రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ లో బి.సి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు సిపిఐ నగర సమితి శ్రేణులు గోదావరిఖని భాస్కర్ రావు భవన్ నుంచి లక్ష్మి నగర్ వరకు వివిధ దుకాణాలను బందు పెట్టించి ఖని చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న బి.సి ల పై వ్యతిరేక వైఖరిని నిరసిస్తూ పార్టీ శ్రేణులు నినాదాలు చేశారు. అనంతరం కనకరాజు సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు గోసిక మోహన్, గౌతం గోవర్ధన్ లతో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో బి.సి ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా, ఉద్యోగాల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అన్ని పార్టీల మద్దతు తో బి.సి బిల్లు ను ఆమోదించి గవర్నర్ ద్వారా కేంద్ర ప్రభుత్వం కు పంపి నెలలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం బి సి బిల్లు ను తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చి ఆమోదించకుండ బి.సి వ్యతిరేక వైఖరిని అవలంబిస్తూ జనాభా లో సగ భాగానికి పైగా ఉన్న బి.సి లకు అన్యాయం చేస్తుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి కి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బి.సి బిల్లును అడ్డుకుంటున్న కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి చేయకుండా రాజకీయం చేస్తూ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తూ బి.సి లను మోసం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బి.సి రిజర్వేషన్ ల బిల్లు కేంద్ర ప్రభుత్వం ఆమోదించే దాకా బి.సి లతో కలిసి సిపిఐ పోరు చేస్తుందని ఆయన పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్, ప్రీతం ఆసాల రమ, తిరుమల, ఆసాల నవీన్, జగన్, గంగారపు చెంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్, ఎర్రల రాజయ్య, ఎం.డి. రాజ్ మహ్మద్, గుంపుల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు

## రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ విజయవంతం

**- స్వచంధగా అన్ని వ్యాపార సముదాయాలు బంద్ చేపట్టారు**




**సామాన్యుడి అస్త్రం గోదావరిఖని :** బీసీలకు మద్దతుగా 42% రిజర్వేషన్ కల్పించాలని చెప్పి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈరోజు రామగుండం నియోజకవర్గం లో బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో బంద్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముసుకుల భాస్కర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పిడుగు కృష్ణ జిల్లా మాజీ కార్యదర్శి జక్కుల నరహరి, మాజీ మండల అధ్యక్షులు కోడూరి రమేష్, జనగామ మండల అధ్యక్షులు గుండె బోయిన భూమయ్య, లక్ష్మీ నగర్ మండల అధ్యక్షులు ఊరగొండ అపర్ణ, అంతర్ గ్రామ్ మండల అధ్యక్షులు బోడకుంట సుభాష్, బండారి శ్యామ్,అందే రాజ్ కుమార్, బుగ మహేష్, మెరుగు శ్రీనివాస్, జక్కుల పద్మ ప్రవీణ్, బియ్యాల మహేందర్, శివరామకృష్ణ, మామిడి వీరేశం మాడ ప్రభాకర్ రెడ్డి, కళ్యాణ్, శ్రీనివాస్, హర్ష, అభి, బాలు, కుమారు, దండు పవన్ తదితరులు బంద్ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీసీలపై బిజెపికి చిత్తశుద్ధి లేదు

**మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్**




**సామాన్యుడి అస్త్రం పెగడపల్లి:** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరై బీసీ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని స్కూల్లు, వ్యాపార సముదాయాలు రవాణా వాహనాలు నిలిపివేసి, బందును విజయవంతం చేశారు అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గారి సర్కార్ తెలంగాణ రాష్ట్రంలో కులగలను చేసి 56% బిసి లు ఉన్నట్టు గుర్తించారు దానికి అనుగుణంగా రాహుల్ గాంధీ ఆలోచన మేరకు రేవంత్ రెడ్డి గారు బిసి లకు 42% రిజర్వేషన్ కల్పించడానికి శాసనసభలో తీర్మానం చేసి ఆర్డినెన్స్ జారీ చేయడం జరిగిందన్నారు అట్టి ఆర్డినెన్ను రాష్ట్ర గవర్నర్ ఆమోదించి కేంద్రానికి పంపకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. బీసీల పై బిజెపి పార్టీ కి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఆర్డినెన్స్ పై సంతకం చేసి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారులి ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం పెగడపల్లి అధ్యక్షులు రాజ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఓరగల శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్ గౌడ్ నాయకులు కడారి తిరుపతి పూసల తిరుపతి పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్లపై కేంద్ర వైఖరికి నిరసనగా సిపిఎం ర్యాలీ, బంద్ జయప్రదం



**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు, కేంద్ర వైఖరికి నిరసనగా సిపిఎం మణుగూరు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. అనంతరం సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నరసింహారావు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించవలసిన గవర్నర్ కేంద్రానికి అనుకూలంగా ఉంటున్నారని విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. బిజెపి బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటూ, బీసీ జేఏసీ బందులో పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ ప్రజలను పక్కదోవ పట్టిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గసభ్యుడు దామల వెంకన్న, కార్యవర్గ సభ్యుడు మాచారపు లక్ష్మణరావు, ములకల ఉత్తం, ఆర్. శ్రీను, నాయకులు బండారు సారిక, నైనారపు నాగేశ్వరరావు, శ్రీకాంత్, బూర సత్యనారాయణ, కోడెం అంజి, సోమిరెడ్డి, సురేష్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జోగి రమేష్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డాక్టర్ మొండితోక జగన్మోహనరావు



**సామాన్యుడి అస్త్రం న్యూస్ ఎన్టీఆర్:** వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రివర్యులు జోగు రమేష్ ని నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు నందిగామ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి యసి సెల్ మీటింగ్ వెళ్తూ మార్గం మధ్యలో ఇబ్రహీంపట్నం లోని వారి నివాసం లో మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పన కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం

**ధర్మారం మండల కేంద్రంలో బీసీ బంద్ విజయవంతం**



**సామాన్యుని అస్త్రం ధర్మారం :** బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన ఇచ్చిన బందు పిలుపుకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గార్ల ఆదేశానుసారం ఈరోజు ధర్మారం మండల ధర్మారం మండల కేంద్రంలో ఉదయం 6 గంటల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని బంధు కార్యక్రమంలో పాల్గొని బీసీ సమాజానికి మద్దతుగా నిలబడ్డారు, ఈ సందర్భంగా ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ లావడ్యా రుప్ల నాయక్ మాట్లాడుతూ గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ హాయంలో 33 /శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి దిగజార్చిన ఘనత బిఆర్ ఎస్, కె దక్కుతుంది అన్నారు,కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గవర్నర్ రాష్టపతి దగ్గర బిసి జీవో బిల్లును ఆమోదించకుండా అడ్డుపడుతూ కాలయాపన చేస్తూ బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు, ఏ ఎంసి మాజీ చైర్మన్ కొత్త నరసింహులు మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో అసెంబ్లీలో ఆమోదం తెలిపిన కానీ కొన్ని బీజేపీ, బిఆర్ఎస్ కాలసి,కాంగ్రెస్ పార్టీకి ఎక్కడ పేరు వస్తుందని కుట్రపూరితమైన బీసీలకు రావాల్సిన హక్కులను అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించే వరకు కాంగ్రెస్ పార్టీ ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగె లింగయ్య,మాజీ వైస్ చైర్మన్ లు పాలకుర్తి రాజేశం గౌడ్ కాడే సూర్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కాంపల్లి రాజేశం ఈదుల శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి బొల్లి స్వామి, వేల్పుల నాగరాజు,జంగా మహేందర్,ధర్మారం మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల శంకరయ్య మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరెం చిరంజీవి,రంజిత్,మోట పలుకుల అశోక్ బొంగాని సత్యం రంజిత్ ఉతెం రాజయ్య, కట్ట స్వామి వీర్ పాల్ సాగంటి కొండయ్య కంసాని ఎల్లయ్య, దార వేణి స్వామి పొలం స్వామి మహేందర్ కొమ్మ లచ్చయ్య పోల గాని రాజమల్లు, మరియు ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మణుగూరు ఏరియాను సందర్శించిన డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు





**సామాన్యుడి అస్త్రం మణుగూరు:** తేదీ: 18-10-2025, సింగరేణి కాలరీస్ డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు శనివారం నాడు అధికార పర్యటనకు మణుగూరు ఏరియాకు రావడం జరిగింది. నూతన డైరెక్టర్ ఈఎం గా భాద్యతలు స్వీకరించిన తరువాత మొదటి సరిగా మణుగూరు ఏరియా లో పర్యటనకు వచ్చిన డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు ని ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ఇతర అధికారులు సాదర స్వాగతం పలకడం జరిగింది. అనంతరం డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు సంబంధిత అధికారులతో కలిసి పికేఓసి-2, పికేఓసి-4 ఉపరితల గనులను వ్యూ పాయింట్ ద్వారా సందర్శించడం జరిగింది. ఈ పర్యటనలో భాగంగా పికేఓసి-2 మరియు పికేఓసి-4 ఉపరితల గనులను వ్యూ పాయింట్ ద్వారా సందర్శించి బొగ్గు మరియు ఓబి వెలికితీత ప్రక్రియను పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ (ఈఎం) ఎం.తిరుమల రావు పికేఓసి-2 పికేఓసీ-4 అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని బొగ్గు ఉత్పత్తికి నిర్దిష్టమైన ప్రణాళికలు వెంటనే రూపొందించుకోవాలి. భారీ యంత్రాల పని గంటలను పూర్తి స్థాయిలో వినియోగించి డిపార్ట్ మెంటల్ ద్వారా వార్షిక ఉత్పత్తి లక్ష్యం మేరకు రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి. అలాగే ఓబి వెలికితీత లక్ష్యాన్ని కూడా 100 శాతం సాధించాలని సూచనలు చేశారు. 2025-26 వార్షిక బొగ్గు ఉత్పత్తిలో కీలక పాత్ర పోషించే యంత్రాలను ముందస్తు మరమ్మత్తు చెయ్యడం ద్వారా యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి అని సూచన చేశారు. ఉపరిత గనులలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించి అధిక బొగ్గు ఉత్పత్తి జరిగేందుకు ఎలాంటి ఆటంకాలు జరగకుండా సంబందిత భారీ యంత్రాలను అను నిత్యం పరిశీలిస్తూ బ్రేక్ డౌన్ కు అవకాశం ఉన్న లోపాలను ముందస్తుగానే కనిపెట్టి సత్వర మరమత్తుల ద్వారా బొగ్గు అధిక ఉత్పత్తి జరిగేలా అధికారులు తగిన జాగ్రతలు తీసుకోవాలని అని సూచించారు. పని గంటలు పూర్తిగా సద్వినియోగపర్చుకుంటూ యాంత్రిక శక్తిని సంపూర్ణంగా వినియోగించుకుంటూ బొగ్గు ఉత్పత్తి మరియు ఓబి వెలికితీత మరియు బొగ్గు సరఫరాలో ఎలాంటి ఆటంకం కలుగకుండా తగిన ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్య సాధనకు పాటుపడాలి. ఓసీ-2 పికేఓసి-4 నందు క్వారీలు సందర్శించి మైన్ డి వాటరింగ్ పనులు వేగవంతం చేసి వీలైనంత త్వరగా బొగ్గు ఉత్పత్తి చేసి, ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు. అలాగే పికేఓసి నుండి కేసీహెచ్పి వరకు బెల్ట్ కన్వేయర్ సిస్టమ్ నిర్మానాన్ని త్వరగా పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. పికేఓసి2 గని క్వారిని సందర్శించి బొగ్గు ఉత్పత్తికి చర్యలు చేపట్టాలని, హాలు రోడ్లు ఎప్పటికప్పాడు వైడనింగ్ చేయాలని సూచించారు. అనంతరం జిఎం కార్యాలయములోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి సంబందిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మరియు ఏరియా అధికారులు డైరెక్టర్ (ఈ ఎం) ఎం.తిరుమల రావు కి గౌరవ సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్, ఎస్ఓటు జిఎం బి.శ్రీనివాస చారి, ఏఎస్ఓ వెంకట రామారావు, ప్రాజెక్ట్ అధికారి పికేఓసి వీరభద్ర రావు, ప్రాజెక్ట్ అధికారి మణుగూరు ఓసీ ఈ.శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్.రమేష్, ప్రాజెక్ట్ ఇంజినీర్ పికేఓసి వీరభద్రుడు, డిజిఎం (కేసిహెచ్పి) మధన్ నాయక్, నేజర్ ఎంఎస్ఆఓసి టైరెడ్డి వెంకటేశ్వర్లు, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

## మినుములూరు పి.హెచ్.సీపై డీఎంహెచ్ఓ అకస్మిక తనిఖీ

**నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిపై షోకాజ్ నోటీసులు జారీ**

**శుభ్రతా ప్రమాణాల లోపంపై అధికారుల ఆగ్రహం**



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :**సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ శనివారం పాడేరు మండల పరిధిలోని మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి.హెచ్.సీ) పై అకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తనిఖీ సమయంలో ఆయన ఆసుపత్రి కార్యకలాపాలు, సిబ్బంది హాజరు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు తదితర అంశాలను విపులంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, రిజిస్టర్ల పరిశీలన ముందుగా ఆసుపత్రిలోని అటెండెన్స్ మరియు మూమెంట్ రిజిస్టర్లను డాక్టర్ నాయక్ జాగ్రత్తగా పరిశీలించారు. విధులకు గైర్హాజరైన ఇద్దరు పర్యవేక్షణ సిబ్బంది మరియు ఒక స్టాఫ్ నర్స్‌పై షోకాజ్ నోటీసులు జారీ చేశారు. సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రోగులతో ప్రత్యక్షంగా ముచ్చట వైద్యం కోసం వచ్చిన రోగులను డీఎంహెచ్ఓ స్వయంగా పరిశీలించి వారికి తగిన చికిత్సలు అందించారు. రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామాల్లో ఎక్కువగా వ్యాపిస్తున్న మలేరియా, డయేరియా, వైరల్ జ్వరాలు వంటి రోగాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో ఫీల్డ్ సిబ్బంది కీలక పాత్ర వహించాలని సూచించారు. శుభ్రత లోపాలు అధికారుల అసహనం పి.హెచ్.సీ పరిసరాలు, వార్డులు, ప్రసూతి గది పరిశీలించిన డాక్టర్ నాయక్ అపరిశుభ్రంగా ఉన్న పరిస్థితులు గమనించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది తమ విధులను సమయానికి, నిబద్ధతతో నిర్వర్తించాలని ఆదేశించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న వ్యర్థాలను మరియు కాలం చెల్లిన మందులను కేటాయించిన ప్రదేశాల్లోనే ఖననం చేయాలని, రోగుల ఆరోగ్యానికి హాని కలగకుండా చూడాలని సూచించారు. ల్యాబ్, మందుల నిల్వల పరిశీలన తనిఖీ సందర్భంగా ల్యాబ్‌లో రోజువారీ రక్తపరీక్ష రికార్డులు, మలేరియా రక్తపూతల నమోదు పుస్తకాలు (ఎం ఎఫ్ - 2.) పరిశీలించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించని ల్యాబ్ టెక్నీషియన్లను డీఎంహెచ్ఓ మందలించారు. తదుపరి ఫార్మసీ విభాగాన్ని పరిశీలించిన ఆయన, మలేరియా, డయేరియా, కుక్కకాటు, పాముకాటు వంటి అత్యవసర వ్యాధుల మందులు సరిపడా నిల్వలో ఉంచుకోవాలని ఫార్మసిస్టును ఆదేశించారు. అవసరమైన వ్యాక్సిన్ల కోసం ముందస్తు ఇండెంట్లు పంపాలని సూచించారు. జిల్లాలోని పి.హెచ్.సీలను విస్తృతంగా సందర్శించనున్న డీఎంహెచ్ఓ మీడియాతో మాట్లాడిన డాక్టర్ డి. కృష్ణమూర్తి నాయక్ మాట్లాడుతూ "జిల్లాలో ఉన్న 64 పి.హెచ్.సీలను దశలవారీగా సందర్శించి, అందులో వైద్య సేవల నాణ్యతను సమీక్షిస్తాను. ప్రజలకు సమయానికి, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలి. జిల్లా ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం మా ప్రధాన లక్ష్యం," అన్నారు. ఈ తనిఖీలో మినుములూరు పి.హెచ్.సీ సిబ్బంది పాల్గొన్నారు. డీఎంహెచ్ఓ తనిఖీతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. జిల్లాలోని ఇతర పి.హెచ్.సీలలో కూడా శుభ్రత, సిబ్బంది హాజరు, సేవా నాణ్యతపై దృష్టి సారించనున్నట్లు సమాచారం.

## రవాణా వాహనాల ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న పభుత్వ విప్,

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**సామాన్యుడి అస్త్రం న్యూస్ ఎన్టీఆర్ జిల్లా:** నందిగామ పట్టణం గాంధీ సెంటర్ నందు శనివారం నాడు రవాణా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ అనంతరం, సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన రవాణా వాహనాల ఎగ్జిబిషన్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీమతి తంగిరాల సౌమ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ం ప్రజలకు రవాణా భద్రతపై అవగాహన కల్పించడంలో రవాణా శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అభినందించారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాలు, తక్కువ ఇంధన వినియోగ వాహనాలు భవిష్యత్తుకు శుభసూచకమని, పర్యావరణ పరిరక్షణకు ఇవి మేలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంపుదలతో పాటు శుభ్రమైన రవాణా వ్యవస్థకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించిన ట్రాక్టర్లు,ట్రాఫిక్ భద్రత పరికరాలు, నూతన సాంకేతిక వాహనాలను ఆమె పరిశీలించి రవాణా శాఖ అధికారుల కృషిని ప్రశంసించారు. ప్రజలు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి, ప్రమాద రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు,సిటీఓ, కూటమి నేతలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర






**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం** రంపచోడవరం నియోజకవర్గం దేవీపట్నం మండలం ఇందుకూరుపేట ప్రభుత్వ పాఠశాలలో సెక్రటరీ సురేష్ గారి ఆధ్వర్యంలో మండల ఎంపీడీఓ సాల్మాన్ రాజ్ ముఖ్య అతిధిగా స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ప్రతి నెలలో మూడవ శనివారం,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చొరవ కింద పరిశు భ్రత,వ్యర్థాల నిర్వహణ మరియు పర్యావరణ పరిరక్షణ గురించి అవగాహన పెంచడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని తెలియచేసారు.. లిజనసేనపార్టీ మండల అధ్యక్షులు చారపు వెంకటరాయుడులి మాట్లాడుతూ :- కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సంచలానాత్మక నిర్ణయాలు తీసుకుని ముందుకు దూసుకోపోతుంది స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర ద్వారా గ్రామలా అభివృద్ధికి నాంది గా మూడవ శనివారం అవగాహనా సదస్సులు ఏర్పాటు చేసి కాలుష్య నివారణ కోసం ఎవర్నెస్ ఇవ్వటం చాలా రాబోవు రోజుల్లో కాలుష్య నివారణకు పల్లెలు ముందు అడుగులో వుంటాయని ప్లాస్టిక్ నిర్మూలించటానికి ప్రతి ఒక్కరూ భాద్యత తీసుకోవాలని నిత్యావసర సరుకులు ఎక్కడ తీసుకున్న ప్లాస్టిక్ కవర్ ని అడగకుండా మన ఇంటినుంచే బ్యాగ్ తీసుకెల్లాలని వ్యాపార రీత్యా ప్లాస్టిక్ ని ఇచ్చే షాప్ యాజమాన్యాన్ని ప్రశ్నించాలని ఆయన అన్నారు ఇప్పటికే మనం సృష్టిస్తున్న పొల్యూషన్ వల్లలిఓజోన్‌లిఎక్కడికక్కడ డ్యామేజ్ అవుతూ ఉందని కాలుష్య నివారణకు ప్రతిఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటలని వాటిని సంరక్షించుకోవాలని ప్లాస్టిక్ వినియోగన్ని తగ్గించుకోవాలని మన చుట్టూ వున్న వారికి వాటిపై అవగాహనా కల్పించాలి అని కోరారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు తో కలిసి ర్యాలీలో పాల్గొని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. మండల అధికారులు,మెడికల్ సిబ్బంది,స్కూల్ యాజమాన్యం పాల్గొనగ ఈ కార్యక్రమం లో టీడీపీ మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారు, ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు గారు, మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్ రావు గారు, సీనియర్ నాయకులు పల్లపాటి నాగేశ్వరరావు గారు, కొత్తపల్లి అన్నారం గారు,జనసేనపార్టీమండల అధ్యక్షులు చారపు వెంకట రాయుడు సీనియర్ నాయకులు కోండ్ల సురేష్ రెడ్డి, కట్టమూరి వీరబాబు మొదలగు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ బంద్‌లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖచ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్ :** తెలంగాణ బీసీ జేఏసీ ఇచ్చిన బిసి బంద్ పిలుపులో భాగంగా సికింద్రాబాద్ రేతి ఫైల్ బస్ స్టాప్ వద్ద మంత్రి కొండా సురేఖ, కంటోన్మెంట్ శాసనసభ్యుడు శ్రీ గణేష్ బంద్ లో పాల్గొన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కేటాయించాలని తెలంగాణ ప్రభుత్వం కేబినెట్ లో తీర్మానం చేసి అసెంబ్లీలో ఆమోదించిందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు పై గవర్నర్ సంతకం చేయకపోవడం మూలంగానే బీసీల రిజర్వేషన్ అంశం మరుగున పడిందని అన్నారు. గవర్నర్ నిర్ణయం తీసుకుని ఉంటే ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు 42% బీసీ రిజర్వేషన్లతో జరిగేవని అన్నారు. భాజపా కుట్ర పూరితంగా వ్యవహరిస్తూ బీసీల పట్ల చిత్తశుద్ధి లేకుండా వ్యవహరిస్తుందని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోకపోవడం వెనుక ఆంతర్యం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు అడ్డుపడి ఆమోదం పొందకుండా చేసింది భాజపా అని దుయ్యబట్టారు.

# వైద్యాధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** ప్రభుత్వాసుపత్రులకు వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ పనితీరు మెరుగు పరుచుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి.. వైద్యాధికారులను ఆదేశించారు. శని వారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా వైద్యశాఖ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి.. ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పీహెచ్ సీల వారీగా ప్రసవాలు, ఎన్ఆర్సీ రిపోర్ట్, ఆరోగ్య మహిళ, ఎన్ సీడీ రిపోర్ట్ , డెంగీ కేసులు, శు క్రవారం సభ, టీబీ కేసులు, వ్యాక్సినేషన్, ఓపీ, ఐపీ కేసుల వివరాలను వైద్య అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు.. హైపర్ టెన్షన్, డయాబెటిస్ కేసుల వివరాలు, ప్రైవేటు నుంచి ప్రభుత్వాసు పత్రులకు ఎంతమంది వచ్చారో తెలుసుకున్నారు. పూర్తిస్థాయిలో ఇమ్యునైజేషన్ పూర్తి కాకపోవడం, ప్రసవాల సంఖ్య తగ్గడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓపి,ఐపీ సేవలు పెంచితే ప్రసవాలు పెరుగుతాయని పేర్కొన్నారు. గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తూ సాధారణ ప్రసవం జరిగేలా కౌన్సెలింగ్ చేయాలన్నారు. వారి రిజిస్ట్రేషన్లు, వైద్య పరీక్షలు, సకాలంలో




పూర్తి చేయాలన్నారు.ప్రతివారం ఆశాలు, ఏఎన్ఎంలు వైద్య సిబ్బందితో సమీక్ష నిర్వహించి అన్ని వివరాల డేటా నమోదు చేయించాలని మెడికల్ ఆఫీసర్లను ఆదేశించారు. నిక్షయ్ పోర్టల్ లో టీవీ వ్యాధిగ్రస్తుల వివరాలను నమోదు చేయిస్తే ప్రభుత్వ సాయం అందుతుందని పేర్కొన్నారు. నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలి.ప్రతి పీహెచ్సీలో జరిగిన ప్రసవాలు, వైద్యం పొందిన రోగుల సంఖ్యతో నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఆరేళ్ల లోపు చిన్నారులకు దగ్గు మందు రాయవద్దని వైద్య అధికారులకు సూచించారు. అంతకుముందు మాతామరణాలపై సమీక్ష నిర్వహించగా మెడికల్ ఆఫీసర్లు, ఐఎంఏ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్లు తప్పనిసరిగా ఎంసీపీ కార్డుపై, కేసు షీట్ పై సంతకాలు చేసి కేసు వివరాలు రాయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటరమణ, పీఓ సనా, పీహెచ్ సీ వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ సీజన్‌లో రికార్డ్ స్థాయిలో ధాన్యం దిగుబడి



**హైదరాబాద్ :** వర్షాకాల సీజన్ లో తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో ధాన్యం దిగుబడి సాధించినట్టుసీఎం రేవంత్ రెడ్డి అన్నారు వర్షాకాల సీజన్‌లో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1 కోటి 48 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించనున్నట్టు అంచనా వేసిన నేపథ్యంలో, ధాన్యం సేకరణకు కొనుగోలు కేంద్రాల్లో రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మంత్రిమండలి నిర్ణయించింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.రాష్ట్రంలో దిగుబడి సాధించిన ధాన్యంలో 80 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు కొనుగోలు కేంద్రాలకు వస్తుందని పౌర సరఫరాల విభాగం అంచనా. కేంద్ర ప్రభుత్వం 50 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణకు అంగీకరించింది. మరో 15 లేదా 20 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని మంత్రిమండలి తీర్మానించింది.ధాన్యం కొనుగోళ్లను పకడ్బందీ చర్యలు తీసుకోవడమే కాకుండా, ధాన్యానికి చెల్లించే మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఎప్పటికప్పుడు రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది.రాష్ట్రంలో కొత్తగా మూడు 3 వ్యవసాయ కళాశాలలు, హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటుకు ఆమోదం.ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించింది. డిసెంబర్ 1 నుంచి 9వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించాలని, సంబంధిత ఏర్పాట్ల కోసం కేబినెట్ సబ్‌కమిటీని ఏర్పాటు చేసింది.ఇద్దరు పిల్లలకు మించి సంతానం కలిగిన వారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై చర్చించిన మంత్రిమండలి, గరిష్ఠ నిబంధనను అమలు చేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయం వ్యక్తం కావడంతో ఆ నిబంధనను ఎత్తివేసేందుకు అంగీకరించింది..భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు 10 ఎకరాలు కేటాయించింది. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయానికి ఇప్పుడున్న చోటనే అదనంగా 7 ఎకరాల భూమిని కేటాయిస్తూ తీర్మానం. ఈ యూనివర్సిటీ అడ్మిషన్లలో తెలంగాణ స్థానికులకు కేటాయించిన 25 శాతం సీట్ల కోటాను 50 శాతం పెంచాలని కోరింది.హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయడానికి మెట్రో 2ఏ, 2బి విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను పీపీపీ మోడ్‌లో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది.అందుకు సాధ్యాసాధ్యాలు, అందులో ముడిపడి ఉన్న అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చైర్మన్‌గా ఉన్నతాధికారులతో కమిటీ ఏర్పాటు. అధికారుల కమిటీ అందించే నివేదికను మంత్రివర్గ ఉప సంఘం సమగ్రంగా అధ్యయం చేస్తుంది.రాష్ట్రంలో హ్యామ్ మోడ్‌లో మొదటి దశలో 5,566 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ఆమోదం.ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీ ఫాం రోడ్ వరకు నిర్మించే ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సంబంధించి రక్షణ శాఖ భూములకు ప్రత్యామ్నాయంగా ఆ శాఖకు 435.08 ఎకరాల భూములను అప్పగిస్తూ తీర్మానం.కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హైక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకారం.మన్ననూర్ -శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి మొత్తం వ్యయంలో మూడో వంతు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని నిర్ణయం. మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వాకిటి శ్రీహరి,మీడియా సమావేశంలో వివరించారు.

## బీసీలకు న్యాయం కోసం అన్ని పక్షాలు కలిసి రావాలి

**ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్**

**నిజామాబాద్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాలని ఈ రోజు చేపట్టిన రాష్ట్ర బంద్ కు అన్ని పక్షాలు సంఘీభావం తెలపాలని ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ కోరారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం తీరుకు నిరసనగా.... నిజామాబాద్ లో బీసీ నాయకులతో కలిసి బంద్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. జనాభాలో ఎవరి సంఖ్య ఎంత ఉంటుందో...వారికి ఆ మేరకు రిజర్వేషన్లు ఉండాలన్న రాహుల్ గాంధీ ఆశయాన్ని ఇక్కడ అమలు చేసే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. అయితే రాజకీయ ప్రయోజనాల కోసం బీజేపీ నేతలు పైకి సహకరించినట్లు ఇక్కడ చెబుతున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మాత్రం సహకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా తీర్మానం ఆమోదించి పంపిస్తే.. చట్టబద్ధత కల్పించకుండా కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అడ్డుపడుతోంది. నిజంగా బీసీలపై బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే....రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు చొరవతీసుకుని....రాష్ట్రపతిని అఖిలపక్షంతో కలవడానికి ముందుకు రావాలని కోరారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం చట్ట పరంగా, న్యాయ పరంగా పోరాటం చేస్తున్నామని చెప్పారు.

# రోడ్లపైనే మొక్కజొన్న



**వరంగల్ :** రోడ్లపై మొక్కజొన్న పంటలు ఏంటి అనుకుంటున్నారా... నిజమే పంట పొలాల్లో పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై కి ఎక్కుతుంది. మహమ్మదాబాద్ మండల పరిధిలో ఎన్ హెచ్ 167 రోడ్డు పక్కనే ఉన్న సర్వీస్ రోడ్లపై కొందరు రైతులు పండించిన మొక్కజొన్న పంట రోడ్లపై ఆరబెడుతున్నారు. ఇక్కడ వర కు బాగానే ఉన్నప్పటికీ రాత్రి సమయంలో న లుపు రంగు గల టార్పలిన్ కవర్లను మొక్కజొన్నపై కప్పి పెడుతున్నారు.రాత్రి స మయం కావడం తో కొంతమంది వాహనచోదకులు బ్లాక్ కవర్ కనిపించక పోవడంతో మొక్కజొన్న కుప్పలు కు తగిలి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటువంటి ఘటనలు మండల పరిధిలో ఇప్పటికే చోటుచేసుకుని ఆసుపత్రి పాలు అయ్యంద్రు. ఆరబెట్టెందుకు సర్వీస్ రేట్లను ఉపయోగించు కుంటున్న కొం తమంది రైతులు వారు వాహన చోదకులకు ఎంత మేరకు ఇబ్బందులు పెడుతున్నారో వారికి తెలియకుండానే ప్రమాదాలకు కారణమవుతున్నారు. వేగంగా వాహనాలు... అ సలే ఎన్ హెచ్ 167 రాత్రి సమయంలో వా హనాలు కొంత వేగం గానే ఉంటాయి.ఈ తరుణంలో కొంత మేరకు పక్కకు జరిగిన ప లు ప్రాంతాలలో పక్కనే ఉన్న మొక్కజొన్న కుప్పలకు తలి తీవ్ర ప్రమాదాలు చోటు చే సుకుంటున్నాయి. వాహన చోదకులు మొరపెట్టుకుం టున్నప్పటికీ ఎవరికి చెప్పాలి ఎవ రు తీస్తారులే అనుకుంటూ లోలోపలనే మ దిన పడుతుంద్రు. మహబూబ్ నగర్ నుంచి తాండూర్, కోస్గి, చించోలి ముంబై తో పాటు పలు ప్రాంతాలకు ఈ రోడ్డు మీదుగా వాహనాలు వెళుతుంటాయి. ఎలాగైనా రైతులకు రోడ్లపై మొక్కజొన్నలు ఉంచకుండా పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి అవసరమైన చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు చెబుతున్న మాట. ఎట్టి పరిస్థితుల్లో వాహన చోదకులకు ఇబ్బందులు కలిగించేలా రోడ్లపై మొక్కజొన్న నే కాదు మరి ఇతర పంటలను కూడా ఆరబెట్టకూడదు. ఈ విషయం ప్రతి ఒక్కరికి తె లుసు. నిబంధనలు పాటించకుండా వా హన చోదకులకు ఇబ్బందుల గురిచేస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

## ఆదివాసి చట్టాలు తెలుసుకోవాలి- చైతన్యమవ్వాలి

**భవిష్యత్ తరాల మనుగడ కోసం ఉద్యమం**

**ఆదివాసి చట్టాల అమలు కోసం పాటుపడని ప్రజాప్రతినిధులు జాతి ద్రోహులు**



**సామాన్యుడి అస్త్రం అడ్డతీగల:** అడ్డతీగల మండలం బీముడిపాకల గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ బృందం పర్యటించి ఆదివాసులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ, ప్రతి ఆదివాసి ఆదివాసి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, అలాగే చదువుకున్న యువత ఆదివాసి గూడెలను చైతన్య పరచాలని ఆయన తెలిపారు. నాన్ ట్రైబల్ వలస వాద దోపిడి ని అరికట్టాలంటే ఆదివాసులు ఐక్యంగా ఉద్యమించాల్సిన పరిస్థితి ఉందని ఆయన తెలియజేశారు. ఇప్పటికే ఆదివాసి రిజర్వేషన్ కోల్పోతున్నామని చట్టాలు సరిగా అమలు కాక ఏజెన్సీ హక్కులు కోల్పోతున్నామని, అధికారులు నిర్లక్ష్యంతో, నాన్ ట్రైబల్స్ పెత్తనంతో ఏజెన్సీ హక్కులు ఆదివాసులకు దూరమవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా నాన్ ట్రైబల్స్ ఏ కావటంతో ఆదివాసి చట్టాల అమలు చేసే విషయాలను అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆదివాసి ఓట్లతో రిజర్వేషన్తో గెలుపొందిన ఆదివాసి ఎమ్మెల్యేలు కూడా ఏజెన్సీలో నాన్ ట్రైబల్స్ కి హక్కులు కల్పించాలని చట్ట సభలో మాట్లాడుతున్నారు గాని ఆ బద్మాష్ ప్రజా ప్రతినిధులు ఆదివాసీ చట్టాల అమలు కోసం, రిజర్వేషన్ పరిరక్షణ కోసం చట్టసభలో కృషిచేసిన దాఖలాలు లేవని, ఆదివాసి ప్రజాప్రతినిధులు నాన్ ట్రైబల్స్ కి ఊడిగం చేస్తూ బతుకుతున్నారని ఆదివాసి లకు ఇంతకంటే దౌర్భాగ్యం లేదని, ఇటువంటి ఆదివాసి ప్రజాప్రతినిధులు చట్టసభలకు పంపించడం ఆదివాసులు చేసిన తప్పిదమని, రాబోయే ఎన్నికల్లో ఆదివాసి హక్కుల కోసం చట్టాలు అమలు కోసం రిజర్వేషన్ పరిరక్షణ కోసం పోరాడే వారికే ఓట్లు వేయాలని, ఆదివాసులను విస్మరించే ప్రజాప్రతినిధులను ఏజెన్సీ నుండి తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ డివిజన్ కోఆర్డినేటర్ పీతా ప్రసాద్ ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు మూళ్ళ పురుషోత్తం రెడ్డి,ఓమ్మంగి లక్ష్మి కన్నోజి పార్వతి,అరివేలు సోమలమ్మ ఓమ్మంగి చిన్న సోమరాజు,చిట్టోజీ సీతన్న కురసాల రాంబాబు, దెబ్బకోట ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసి నేటి బంద్ రిజర్వేషన్ల సాధనకు పునాది

**టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్**

**జగిత్యాల :** బీసీ జేఏసీ నేటి బంద్ రిజర్వేషన్ల సాధన కు పునాది అని టీ బీసీ జే ఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. బంద్ సందర్భంగా శనివారం జగిత్యాల పట్టణంలో బీసీ సంఘాల నాయకులు స్థానిక సంస్థ ల్లో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు కోరుతూ వివిధ ఆందోళన ప్రదర్శనలు నిర్వహించారు. పట్టణ ములో బైక్ ర్యాలీ, ఆర్డీవో కార్యాలయం ముందు ఆందోళన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా టీ బీసీ జెఏ సి అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూఅన్ని రంగాల్లో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకు అన్నివర్గాలు చేసిన నేటి బంద్ సెగ ఢిల్లీని తాకిందన్నారు. .తెలంగాణ ఉద్యమ తరహా లో బీసీ ఉద్యమం చేయాలన్నా రు. బీసీ జేఏ సీ నాయకులు,అన్ని రాజకీయ పార్టీ ల వారు, ఎం. ఆర్. పి. ఎస్, కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, తదితర సంఘాల వారు పాల్గొని బంద్ ను విజయవంతం చేసినందుకు ఉద్యమ అభినందనలు తెలిపారు. కార్యక్రమాల్లో బీసి జేఏసి నాయకులు మానాల కిషన్, బ్రహ్మాండబేరి నరేష్, ఆడువాల లక్ష్మణ్, చెదలు సత్యనారాయణ, చింత గంగాదర్,జీకూరి శ్రీహరి,నరేష్, బండారి విజయ్, సింగం భాస్కర్, పుప్పాల నర్సింగ రావు,పెండెం చిన్న గంగాదర్, గంగము జలజ, కస్తూరి శ్రీమంజరి, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డీపిఆర్ఓగా జడ్పి డిప్యూటీ సిఈవో బాధ్యతలు స్వీకరించిన నరేష్

**జగిత్యాల :** జగిత్యాల జిల్లా డిపిఆర్ఓ గా జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ నరేష్ నియమితులయ్యారు.జగిత్యాలజిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ లో గల జిల్లా సమాచార, పౌరసంబంధాల కార్యాలయంలో శనివారం పల్లికొండ నరేష్ పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. కార్యాలయ సిబ్బంది శివాని, కవిత, కొండయ్య, పర్శరాం గౌడ్ తదితరులు అభినందించారు.డిపిఆర్ఓ గా నరేష్ బాధ్యతలు స్వీకరించడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇమ్రాన్,కార్యదర్శి రవీందర్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధ్యావర సంజీవరాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు జైపాల్,రేణికుంట శ్రీనివాస్,ఆముద లింగారెడ్డి,జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరునగరి శ్రీనివాస్, సభ్యులు కొంకటి మహేంద్రనాథ్,ఆనంతుల కాంతారవు, చింత రోజా, బోరగాళ్ల లావణ్య,వీర్ల కిషన్ రావు, జవ్వాజి శంకర్,రాగం రమేష్, నక్క సతీష్,రాజలింగం, దూడ చిరంజీవి, తదితరులు అభినందనలు తెలిపారు.

## కొమురెల్లి మండల కేంద్రంలో పిహెచ్‌సిని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**సిద్దిపేట :** జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు గరీమ అగ్రవాల్ శనివారం అకస్మాత్తుగా కొమురవెల్లి మండల కేంద్రంలోని పిహెచ్‌సిని తనిఖీ చేసి హాజరు, ఓపి రిజిస్టర్లు, మందుల ధృవీకరన రిజిస్టర్లను పరిశీలించారు మరియు రోగులతో సంభాషిం చి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆస్పత్రి వైద్య సిబ్బందితో మాట్లాడి ఆస్పత్రిలో నమోదైన డెంగ్యూ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనేది ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడానికి అవసరమైన అన్ని వైద్య పరికరాలు మరియు మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్య సేవలు అందించాలని వైద్యులను ఆదేశించారు.


## ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చిన కాంగ్రెస్

**హైదరాబాద్ :** బిసి లకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా భూస్థాపితం చేసేందుకు వెనుకబడిన వర్గాలు సిద్ధంగా ఉన్నాయని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. శనివారం బిసి బంద్ లో భాగంగా ఆర్టీసీ క్రాస్ రోడ్ లో నిర్వహించిన ధర్నా లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రతిపక్షంగా తాము బంద్ లో పాల్గొంటున్నామని, ఇచ్చిన హామీ అమలు చేయాల్సిన కాంగ్రెస్ పార్టీ, చట్టబద్దత కల్పించాల్సిన బి జె పి పార్టీ ల నాయకులు సిగ్గు లేకుండా రోడ్ల పైకి వచ్చారని ధ్వజమెత్తారు.

## ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఇచ్చిన యామీ గౌతమ్



బాలీవుడ్ బ్యూటీ యామీ గౌతమ్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'హక్'. 1985లో జరిగిన షాబానో కేసు ఆధారంగా తెరకెక్కుతోన్న ఈ సినిమా.. ఫుల్ కోర్టు డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్నది. యామీ గౌతమ్, ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న దీనికి.. 'రాణా నాయుడు' అండ్ 'ది ట్రయల్' ఫేమ్ డైరెక్టర్ సుపర్ణ్ వర్మ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా 'హక్' రిలీజ్ డేట్ ప్రకటించింది యామీ గౌతమ్. 'ఆమె తన హక్కుల కోసం పోరాడుతుంది..అతను తన నమ్మకాలను కాపాడుకుంటాడు.. ఈ నవంబర్ 7న హక్ సినిమా థియేటర్లలో విడుదలవుతోంది' అంటూ ఓ పోస్టర్ షేర్ చేసింది. ఇందులో యామీ కోర్టు రూమ్‌లో ఉండగా.. తన ఎదురుగా న్యాయమూర్తులు ఉన్నారు. కాగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల వచ్చిన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఇందులో 'నేను కేవలం ముస్లిం మహిళను కాదు.. హిందూస్థాన్‌కు చెందిన ముస్లిం మహిళను. నేను ఈ దేశానికి చెందినదానిని.. అందుకే చట్టం ఈ దేశంలోని మిగిలిన వ్యక్తులతో ఎలా వ్యవహరిస్తుందో అలాగే నన్ను కూడా చూడాలి' వంటి డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.



## పంచాయతీ కార్యదర్శిగా నటుడు శివాజీ..




వెబ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇచ్చిన ఒకప్పటి హీరో శివాజీ.. ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ సందడి చేస్తున్నాడు. ఇక ఇటీవల కోర్టుతో బ్లాక్ బస్టర్ హిట్ తన ఖాతాలో వేసుకోగా..ప్రజెంట్ నిర్మాతగా మారి మరో చిత్రానికి సిద్ధం అయ్యాడు. క్రైమ్ కామెడీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందబోతున్న ఈ చిత్రంలో.. శివాజీ హీరోగా నటిస్తుండగా.. సీనియర్ బ్యూటీ లయ హీరోయిన్‌గా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రాగా.. పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. ఎస్ఎస్ఎస్ ప్రొడక్షన్ నంబర్.2గా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి సుధీర్ శ్రీరామ్ రచన, దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉంటే.. తాజాగా ఇందులో నుంచి మరో అప్డేట్ వచ్చింది. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్‌తో కలిసి ఈటీవీ విన్ కూడా ఇందులో నిర్మాణంలో భాగం అయినట్లు తెలుపుతూ.. శివాజీ పాత్రను రివీల్ చేశారు. 'నిజాయితీకి ప్రతిరూపం.. నటుడు శివాజీ పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్‌గా రాబోతున్నాడు.. ఈటీవి విన్ అండ్ శివాజీల కాంబోలో మరో అందమైన మ్యాజిక్ కథ రూపొందుతోంది' అని తెలిపారు. అలాగే.. త్వరలో టైటిల్ అనౌన్స్‌మెంట్ ఉండనున్నట్లు పేర్కొన్నారు.

## 'డ్యూడ్' ఫస్ట్ డే కలెక్షన్స్.. ప్రదీప్ కెరీర్‌లోనే రికార్డ్

డ్యూడ్ సినిమాతో తమిళ నటుడు ప్రదీప్ రంగనాథన్ రికార్డ్ క్రియేట్ చేశాడు. ఈ మూవీ తొలిరోజు బాక్సాఫీస్ వద్ద కుమ్మేసింది. ఫస్ట్ డే నాడు లవ్ టుడే, రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ సినిమాల కలెక్షన్స్ కంటే డ్యూడ్ ఎక్కువే కొల్లగొట్టాడు. అక్టోబర్ 17న విడుదలైన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు కీర్తిశ్వరన్ తెరకెక్కించాడు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఇందులో మితా బైజు, శరత్ కుమార్, రోహిణి,హృదు హరూన్,నేహా శెట్టి తదితరులు నటించారు. ప్రదీప్ గత రెండు చిత్రాలు భారీ విజయం అందుకోవడంతో డ్యూడ్ మూవీకి బాగానే కలిసొచ్చింది. తొలిరోజే డ్యూడ్ దుమ్ములేపాడు. ప్రపంచవ్యాప్తంగా రూ. 22 కోట్ల గ్రాస్ కలెక్షన్స్‌తో సత్తా చాటాడు. ప్రదీప్ రంగనాథ్ కెరీర్‌లోనే మొదటిరోజు అత్యధిక కలెక్షన్స్ సాధించిన చిత్రంగా డ్యూడ్ రికార్డ్ క్రియేట్ చేసింది. ప్రదీప్ గత చిత్రం రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ ఫస్ట్ డే రూ. 14 కోట్లు మాత్రమే రాబట్టింది. అయితే, ఆ సినిమా విజయం ఇప్పుడు ప్రదీప్‌కు బాగా కలిసొచ్చింది. ఆపై ఈ మూవీకి మొదటి రోజు కంటే రెండో రోజు బుకింగ్స్ బాగున్నాయని సమాచారం. దీపావళి సెలవు కూడా ఉండటంతో డ్యూడ్ బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ మార్క్‌ను చేరుకోవచ్చని తెలుస్తోంది. సినిమా విడుదల కంటే ముందే సోషల్‌మీడియాలో ఈ మూవీకి బజ్ క్రియేట్ అయింది. ఆపై యూత్‌కు బాగా కనెక్ట్ కావడంతో థియేటర్స్ కూడా హౌస్‌ఫుల్ అవుతున్నాయి. తమిళనాడు కంటే తెలుగు రాష్ట్రాల్లోనే డ్యూడ్ చిత్రానికి ఎక్కువ కలెక్షన్స్ వచ్చినట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, డ్యూడ్ యూనిట్ నేడు అభిమానులను కలవనుంది. హైదరాబాద్‌లోని మల్లిఖార్జున థయేటర్ వద్దకు సాయంత్రం 6:30 షో టైమ్‌లో రానున్నారు. అక్కడి నుంచి మైత్రీ విమల్ థియేటర్‌కు రాత్రి 10:20గంటల షో టైమ్‌లో చేరుకుంటారు.

## వారిద్దరూ అత్యుత్తమ ఆటగాళ్లు.. కెప్టెన్సీ వచ్చినా వారితో మునపటిలానే ఉంటున్నా!

**స్పోర్ట్స్**

టెస్టు కెప్టెన్‌గా స్వదేశంలో మొదటి సిరీస్ గెలుపొందిన శుభ్‌మన్ గిల్ వన్డే సారథిగా తొలి సిరీస్ ఆడబోతున్నాడు. వరల్డ్ కప్ సన్నద్ధతలో ఒకటైన ఆస్ట్రేలియా పర్యటననూ విజయంతో ముగించాలని భావిస్తున్నాడీ యంగ్‌స్టర్. పెర్త్ స్టేడియంలో ఆదివారం తొలి మ్యాచ్‌కు ముందు అతడు మీడియాతో మాట్లాడుతూ సీనియర్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మతో అనుబంధం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. కెప్టెన్సీ వచ్చినంత మాత్రాన తానేమీ మారలేదని, తమ మధ్య మునపటి సాన్నిహిత్యమే కొనసాగుతోందని గిల్ వెల్లడించాడు. అనుభవజ్ఞులైన విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు ఆస్ట్రేలియా పర్యటనతో కఠిన పరీక్ష ఎదుర్కొంటున్నారు. ఫామ్ చాటుకొని వన్డే వరల్డ్ కప్‌లో చోటే లక్ష్యంగా పెట్టుకున్నారిద్దరూ. మరోవైపు గిల్ పరిస్థితి వేరు. నాయకుడిగా తొలి వన్డే సిరీస్ అది కూడా తాను ఎంతగానో ఆరాధించిన ఆటగాళ్లను నడిపించనున్నాడు అతడు. ఈ నేపథ్యంలో.. కెప్టెన్సీ మార్పుతో కోహ్లీ, రోహిత్‌తో గిల్ మధ్య అనుబంధం చెడిందనే వార్తలు వస్తున్నాయి. అయితే.. అవన్నీ కట్టుకథలని అంటున్నాడు గిల్. 'బయట ఏవేవో మాట్లాడుతున్నారు. కానీ, మా మధ్య ఎలాంటి విభేదాలు లేవు. ఇంతకుముందు మేము ఎలా ఉన్నామో ఇప్పుడూ అలానే ఉన్నాం. రోహిత్, విరాట్‌కు చాలా అనుభవవం ఉంది. వైట్ బాల్ క్రికెట్‌లో ఇద్దరూ అత్యుత్తమ ఆటగాళ్లు. వీళ్లకు ఆస్ట్రేలియాలోనిపిచ్ గురించి.. పరిస్థితుల గురించి వాళ్లకు బాగా తెలుసు. అందుకే నాకు ఏ సందేహం వచ్చినా వాళ్లను సంప్రదిస్తా. ఏ మొహమాటం లేకుండా ఇద్దరూ నాకు అన్ని విషయాలు చెబుతారు. మనుషుల ఆలోచనలు తెలుసుకొని.. ఆటపై నా సొంత అవగాహన పెంచుకోవాలనుకుంటా. మ్యాచ్ సమయంలో పరిస్థితులకు తగ్గట్టుగా నిర్ణయాలు తీసుకుంటా' అని గిల్ వెల్లడించాడు.



**వారసత్వాన్ని కొనసాగించడంపై**

యాభై ఓవర్ల ఫార్మాట్‌లో వెటరన్స్ ధోనీ, కోహ్లీ, రోహిత్ వారసత్వాన్ని కొనసాగించడంపై కూడా గిల్ స్పందించాడు. వన్డే కెప్టెన్ అయ్యాక కోహ్లీ, రోహిత్‌తో మాట్లాడాను. జట్టును ఎలా నడిపించాలి? డ్రెస్సింగ్ రూమ్‌లో ఎలాంటి కల్చర్ ఉండాలి? వంటి విషయాలను వాళ్లతో ప్రస్తావించాను. ఈ దిగ్గజ ఆటగాళ్లు నాతో చెప్పిన అంశాలు, సూచనలు అన్నీ నాకెంతగానో ఉపయోగపడనున్నాయి. వన్డేల్లో ధోనీ, కోహ్లీ, రోహిత్ వారసడిగా ఎంపికవ్వడం చాలా థ్రిల్లింగ్‌గా అనిపిస్తోంది. ఈ ముగ్గురి నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నా. ఇదివరకూ చెప్పినట్టే ధోనీ, రోహిత్‌లా ప్రశాంతంగా కనిపిస్తూనే.. విరాట్‌లా దూకుడు కనబరుస్తా అని గిల్ పేర్కొన్నాడు. సుదీర్ఘ కాలం భారత జట్టుకు ఆటగాడిగా, నాయకుడిగా రోహిత్, విరాట్ విశేష సేవలందించారు. అయితే.. ఒకరితర్వాత ఒకరు టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికారు. ప్రస్తుతం వీరు కొనసాగుతున్న ఫార్మాట్ వన్డే మాత్రమే. వచ్చే వన్డే వరల్డ్ కప్‌లో ఆడాలనుకుంటున్న ఈ వెటరన్ బ్యాటర్లకు.. ఆస్ట్రేలియా సిరీస్ ఎంతో కీలకం కానుంది. మూడు వన్డేల్లో పెద్ద ఇన్నింగ్స్‌లు ఆడింతే.. మరో సిరీస్‌కు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. దాంతో, అనుభవజ్ఞులైన ఈ ఇద్దరూ తమ సత్తా చాటితే టీమిండియాకు తిరుగుండదని విశ్లేషకులు అంటున్నారు. ఆస్ట్రేలియాపై రోహిత్, కోహ్లీకు మెరుగైన రికార్డుంది. రోహిత్ 19 మ్యాచుల్లో.. 990 రన్స్ సాధించగా.. రన్ మెషీన్ విరాట్ 18 మ్యాచుల్లో 802 పరుగులు బాదాడు.

## కెప్టెన్సీ నుంచి తొలగిస్తారని భయపడ్డా సూర్యకుమార్ యాదవ్



భారత క్రికెట్ జట్టు యువ రక్తంతో నిండిపోతోంది. ఇప్పటికే టెస్టు, వన్డే ఫార్మాట్లలో కెప్టెన్సీ మార్పు కూడా జరిగింది. టెస్టులకు రోహిత్ శర్మ స్వచ్ఛందంగా రిటైర్మెంట్ ప్రకటించగా.. వన్డే కెప్టెన్సీ నుంచి భారత క్రికెట్ నియంత్రణ మండలి అతడిని తప్పించింది. ఇక ఈ రెండు ఫార్మాట్లలోనూ రోహిత్ శర్మ స్థానాన్ని యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ భర్తీ చేశాడు. ఇప్పటికే టెస్టు సారథిగా ఇంగ్లండ్ పర్యటనలో సిరీస్‌ను 2-2తో సమం చేసిన గిల్.. ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో సిరీస్‌ను 2-0తో వైట్‌వాష్ చేశాడు.

త్వరలోనే టీ20 పగ్గాలు కూడా అతడికే

ఈ క్రమంలో వన్డే సారథిగా తొలి ప్రయత్నంలోనే ఆస్ట్రేలియా పర్యటన రూపంలో గిల్‌కు కఠిన సవాలు ఎదురుకానుంది. ఇదిలా ఉంటే.. మూడు ఫార్మాట్లలో ఒకే కెప్టెన్ ఉండాలని భావిస్తున్నామని.. త్వరలోనే టీ20 పగ్గాలు గిల్‌కు అప్పగిస్తామని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ ఇటీవల సంకేతాలు ఇచ్చాడు. ఈ నేపథ్యంలో టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. ఇండియా టుడేతో మాట్లాడుతూ.. "గిల్ రెండు ఫార్మాట్లకు కెప్టెన్ కావడం పట్ల సంతోషంగా ఉంది. తను అద్భుతంగా ఆడుతున్నాడు. అయితే, టీ20 కెప్టెన్సీ విషయంలో నేను అబద్ధం చెప్పను.

కెప్టెన్సీ చేజారుతుందనే భయం

ఇలాంటి పరిస్థితుల్లో ఎవరికైనా కెప్టెన్సీ చేజారుతుందనే భయం ఉంటుంది. అయితే, ఆ భయం నుంచే నన్ను నేను మరింత మెరుగుపరచుకోవాలనే ప్రేరణ కూడా వస్తుంది. మైదానం లోపల, వెలుపల గిల్‌తో నా రిలేషన్ అత్యద్భుతంగా ఉంది. సోదర భావంతో మెలుగుతాం. మనిషిగా, ఆటగాడిగా తను ఎలాంటివాడో నాకు పూర్తిగా తెలుసు. తను ఈ స్థాయికి చేరడం పట్ల సంతోషంగా ఉంది. అందరికీ అతడు స్ఫూర్తిగా నిలిచాడు కూడా!" అని సూర్యకుమార్ యాదవ్ తన మనసులోని భావాలు పంచుకున్నాడు. కాగా అక్టోబరు 18- నవంబరు 8 వరకు ఆస్ట్రేలియా- టీమిండియా మధ్య మూడు వన్డేలు, ఐదు టీ20 మ్యాచ్‌లు జరుగుతాయి.

**ఆసియా కప్ విజేతగా**

ఇందుకోసం గిల్ సారథ్యంలోని వన్డే జట్టు ఇప్పటికే ఆస్ట్రేలియాకు చేరుకోగా.. సూర్య సేన టీ20 సిరీస్‌కు ముందు అక్కడికి చేరుకుంటుంది. కాగా ఆసియా కప్ టీ20- 2025 టోర్నీలో సూర్యకుమార్ కెప్టెన్సీలో టీమిండియా ఇటీవలే చాంపియన్‌గా నిలిచిన విషయం తెలిసిందే.

## పాక్ బోర్డు సిగ్గు సిగ్గు..! మరో జట్టుతో ట్రై సిరీస్‌ను నిర్వహించే ప్రయత్నం..!



పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సిగ్గుమాలిన చర్యలకు దిగుతున్నారు. పాకిస్తాన్ దాడుల్లో ముగ్గురు అమాయక క్రికెటర్లు సహా ఎనిమిది ఆఫ్ఘన్ పౌరులు చనిపోయిన విషయం తెలిసిందే. అయితే, ముక్కోణపు సిరీస్‌ను షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు జాతీయ మీడియా నివేదికలు తెలిపాయి. టీ20 ట్రై సిరీస్ నవంబర్ 17 నుంచి 29 వరకు లాహోర్‌లో షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని పీసీబీ తెలిపింది. పాక్ దాడుల నేపథ్యంలో ఆఫ్ఘనిస్తాన్ టోర్నీ నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించినా.. సిరీస్‌ను రద్దు చేయడం లేదని పీసీబీ పేర్కొంది. షెడ్యూల్ ప్రకారమే కొనసాగుతుందని.. ప్రత్యామ్నాయంగా మరో జట్టుతో చర్చలు జరుపుతున్నామని.. చర్చల తర్వాత నిర్ణయం ప్రకటిస్తామని పేర్కొంది. పాకిస్తాన్‌లో జరగనున్న ముక్కోణపు సిరీస్‌కు తమ జట్టును పంపబోమని ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ బోర్డు శుక్రవారం ప్రకటించింది. పాకిస్తాన్ వైమానిక దాడిలో ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన దేశీయ క్రికెటర్లు కబీర్, సిబ్ఘతుల్లా, హరూన్ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. దాంతో ఏసీబీ ఈ నిర్ణయం తీసుకుంది. పాక్ దాడిని ఆఫ్ఘన్ ప్లేయర్లు, పౌరులపై దాడిగా అభివర్ణించింది. ఇలాంటి పరిస్థితుల్లో క్రికెట్ ఆడడం అసాధ్యమని స్పష్టం చేసింది.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.